




www.aksharamtelugudaily.com

సుఘ

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 19 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 363 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌లో చల్లపడ్డ వాతావరణం.. పలు చోట్ల వర్షం !



● 2లో

## తెలంగాణలో..
# మహిళా ఓటర్లే అధికం



**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్య 3,30,00,088. ఇందులో పురుష ఓటర్లు 1,64,10,227 మంది ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య 1,65,87,134. జెండర్ రేషియో 1,011గా నమోదైంది. అంటే ప్రతి వెయ్యిమంది పురుష ఓటర్లకు 1,011 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ల ఓట్ల సంఖ్య 2,727. ఈ వివరాలను ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్. విడుదల చేశారు. 85 సంవత్సరాలకు పైనున్న వయస్సు గల ఓటర్లు 1,94,082 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో వారందరూ ఇంట్లో నుంచే ఓటు వేసే అవకాశం ఉంది. 3,403 మంది ఎన్నారై, 5,26,340 మంది పీడబ్ల్యూడీ ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 8,67,717 మంది. ఇందులో పురుషులు- 4,82,688, మహిళలు- 3,84,932, ట్రాన్స్‌జెండర్లు- 97 మంది. ఈవీఎంలల్లో బ్యాలెటింగ్ యూనిట్లు- 57,048, కంట్రోలింగ్ యూనిట్లు 44,569, వీవీప్యాట్స్- 48,134 అవసర మౌతాయి. తెలంగాణలో ఉన్న మొత్తం లోక్‌సభ స్థానాల సంఖ్య 17 కాగా.. ఇందులో జనరల్- 12, ఎస్సీ రిజర్వుడ్-3, ఎస్టీ రిజర్వుడ్-2. అత్యంత తక్కువ విస్తీర్ణం గల లోక్‌సభ నియోజకవర్గం హైదరాబాద్. అతిపెద్ద స్థానం.. ఆదిలాబాద్. ఓట్ల పరంగా చూసుకుంటే అతి తక్కువ ఓటర్లు ఉన్న లోక్‌సభ నియోజకవర్గం- మహబూబాబాద్. ఇక్కడ 14,23,319 మంది ఓటర్లు ఉన్నారు.

అతిపెద్ద స్థానం- మల్కాజ్‌గిరి.

ఇక్కడ ఏకంగా 31,49,416 మంది ఓటర్లు ఉన్నారు. 2004లో తెలంగాణ వరకు నమోదైన పోలింగ్ శాతం 69.95గా నమోదైంది. 2009లో- 72.70 శాతంగా నమోదైంది. ఆ తరువాత క్రమంగా పోలింగ్ శాతం తగ్గుతూ వచ్చింది. 2014లో 68.77, 2019లో 62.72 శాతం మేర ఓట్లు పోల్ అయ్యాయి.

## కేజ్రీ, సిసోడియాతో
# కవిత కుమ్మక్కు

**నిబంధనలకు విరుద్ధంగా ఢిల్లీ లిక్కర్ పాలసీ**
**ఆప్ నేతలకు 100 కోట్ల ముడుపులిచ్చారు**
**డీలర్ల నుంచి వచ్చిన డబ్బు పంచుకున్నారు**
**ఆమె పాత్రను ధ్రువీకరించిన తర్వాతే అరెస్టు**
**తనిఖీలకు కవిత బంధువుల ఆటంకం**
**ప్రకటన విడుదల చేసిన ఈడీ**
**సుప్రీంలో విచారణ ఉండగానే అరెస్టు**
**నన్ను అరెస్టు చేయడం అక్రమం**
**సుప్రీంలో కవిత పిటిషన్.. నేడు విచారణ**

**న్యూఢిల్లీ, మార్చి 18 (అక్షరం న్యూస్):**

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా వంటి ఆప్ అగ్ర నేతలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కుమ్మక్కయ్యారని, ఢిల్లీ మద్యం విధానం(2021-22) రూపకల్పన, అమలు ద్వారా అక్రమంగా ప్రయోజనాలు పొందాలని చూశారని ఈడీ పేర్కొంది. ఈ మేరకు సోమవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆప్ నేతలకు రూ.వంద కోట్ల ముడుపులు చెల్లించడంలో కవిత కీలక పాత్ర పోషించారని వివరించింది. ముడుపుల రూపేణా చెల్లించిన సొమ్మును తిరిగి రాబట్టుకునేందుకు, లాభాలు ఆర్జించేందుకు వీలుగా మొత్తం కుట్ర జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విధానం రూపొందించారని పేర్కొంది. హైదరాబాద్‌లో తాము సోదాలు నిర్వహిస్తున్నప్పుడు కవిత బంధువులు, సహచరులు తమను అడ్డుకున్నారని ఈడీ తెలిపింది. కాగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో

➤ మిగతా 2లో..




## బీఆర్ఎస్‌లో చేరిన
# ఆర్ఎస్పీ..

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్



● 2లో

## చంద్రబాబుకు ఏపీ ఈసీ
# నోటీసులు



● 2లో

# భారతమాతకు పూజారిని

## ప్రధాని నరేంద్ర మోడీ

**జగిత్యాల, మార్చి 18 (అక్షరం న్యూస్)**

తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలో కన్పిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జగిత్యాలలో సోమవారం నాడు జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ, .ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికల పండగ మొదలైందన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య ఉత్సవానికి తొలి అడుగుపడిందన్నారు.. తెలంగాణలో బీజేపీకి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని అంటూ వికాసం కోసం తెలంగాణ ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు.

కాళేశ్వరంలో అవినీతి లిక్కర్ స్కామ్ లో కవిత

బిఆర్ ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భారీ అవినీతికి పాల్పడిందంటూ ఆరోపించారు.. అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కెసిఆర్ కుమార్తె కవిత కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ఈ స్కామ్ లోఆమెకు భాగస్వామ్యం ఉందంటూ చెప్పారు.. అవినీతికి ఎవరు పాల్పడినా సహించబోనని, ఎంతటి పెద్దవారైన జైలుకు పంపుతానని తేల్చి చెప్పారు.. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కొత్తగా ఇక్కడ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ దోచి ఢిల్లీ పార్టీ కి పంపుతుందని ధ్వజమెత్తారు.. తెలంగాణలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ రెండు ఒక్కటే అన్నారు.

➤ మిగతా 2లో..



# హస్తినలో రేవంత్..

## తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..

**న్యూఢిల్లీ, మార్చి 18 (అక్షరం న్యూస్):**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యారు. 100 రోజుల పాలన, హామీల అమలుపై హైకమాండ్‌కు రేవంత్ వివరణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ బలోపేతం, నేతల చేరికలపై సోనియా గాంధీతో రేవంత్ రెడ్డి చర్చిస్తున్నట్లు సమాచారం.

అభ్యర్థుల ఎంపికపై చర్చలు..

అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారంపై అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతున్నారు. కాగా, రేపు లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో..

➤ మిగతా 2లో..



## వాహనాల తనిఖీ..
## రూ.5.73కోట్ల విలువైన
# బంగారం పట్టివేత



**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం

➤ మిగతా 2లో..

# భారతమాతకు పూజారిని

400 సీట్లలో గెలుపు తధ్యం

జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు.

శక్తిని ఎవరైనా నాశనం చేయగలరా..

శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా అని మోదీ ప్రశ్నించారు. శక్తి వినాశనం చేసేవాళ్లకు.. శక్తి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. శక్తి రూపంలో మహిళలు తనను ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని తెలిపారు. శక్తి స్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెలకు తాను పూజారినని చెప్పారు. శక్తి స్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్దంగా ఉన్నానని పేర్కొన్నారు. తాను భారతమాత పూజారినని పేర్కొన్నారు.
చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతాన్ని కూడ శివశక్తి అని పేరు పెట్టుకున్న విషయాన్ని మోడీ గుర్తు చేశారు. శక్తిని నాశనం చేసేవారికి, శక్తిని పూజించేవారికి మధ్య పోరాటం సాగుతుందన్నారు.

# కేజ్రీ, సిసోడియాతో కవిత కుమ్మక్కు

ఈ నెల 15న కవిత అరెస్టు తర్వాత మొదటిసారి ఈడీ అధికారికంగా స్పందించింది. ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబై తదితర 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించామని, రూ.128.79 కోట్ల ఆస్తులను జప్తు చేశామని తెలిపింది. సిసోడియాతో పాటు సంజయ్‌సింగ్, విజయ్‌నాయర్ వంటి ఆప్ నేతలను ఆరెస్టు చేశామని పేర్కొంది. కుంభకోణంపై ఇంకా దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. ఢిల్లీలోని మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రత్యేక కోర్టు ఈ నెల 23 వరకు కవితకు రిమాండ్ విధించడంతో పాటు విచారణ నిమిత్తం ఈడీ కస్టడీకి అప్పగించినట్లు పేర్కొంది.

సుప్రీంలో కవిత పిటిషన్‌పై నేడు విచారణ

ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరగతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరపు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని కవిత తరఫున న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ఢిల్లీ మద్యం కేసులో ఈడీ తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలని, మహిళలను దర్యాప్తు కార్యాలయాలకు పిలిచి విచారించకుండా ఇంటివద్దనే విచారించాలని నిరుడు మార్చిలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సతీమణి నళిని చిదంబరం, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీల పిటిషన్లతో ట్యాగ్ చేసింది. ఈ నెల 15న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. ఆ కేసును ఈ నెల 19 (మంగళవారాని)కి వాయిదా వేశారు. సోమవారం కవిత పిటిషన్ దాఖలు చేయగా, గత పిటిషన్‌తో కలిపి రెండింటినీ మంగళవారమే సుప్రీం ధర్మాసనం విచారించనుంది.

# బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ..

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్పీ కారెక్కారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మద్దతుదారులు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, బాల్క సుమన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో చల్లపడ్డ వాతావరణం.. పలు చోట్ల వర్షం !

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచి ఎండలు దంచి కొట్టినప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై.. పలు చోట్ల వర్షం కురుస్తుంది. కొండాపూర్, మియాపూర్, చందానగర్, ఆర్సీపురం, బీరంగూడ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లోనూ పలు చోట్ల వర్షం కురిసింది.

నాంపల్లి, లక్డికాపూల్, ఖైరతాబాద్, మొజంజాహి మార్కెట్, కొండపూర్, చందానగర్, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. నిన్నమొన్నటి వరకు ఎండ వేడిమికి ఉక్కిరిబిక్కిరైన జనం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షంతో రిలాక్స్ అవుతున్నారు.

ఇదిలావుండగా, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, కొమురం భీం, వికారాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో నాలుగు రోజుల పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గ్రేటర్ హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందిని వాతావరణ శాఖ వెల్లడించింది.

## వాహనాల తనిఖీ.. రూ.5.73కోట్ల విలువైన బంగారం పట్టివేత

నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా.. తనిఖీల్లో రూ.5.73 కోట్ల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చందన దీప్తి వెల్లడించారు. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో మిర్యాలగూడ టౌన్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. వాహనంలో రూ.5.73కోట్ల బంగారాన్ని గుర్తించినట్టు తెలిపారు. బంగారం, వ్యాన్‌తో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# హస్తినలో రేవంత్..

రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. అలాగే మేనిఫెస్టో ముసాయిదా ఖరారుపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లో రేవంత్ రెడ్డి పాల్గొనబోతున్నారు.
ఈ సమావేశంలో తెలంగాణలోని 13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేయనుంది. కాంగ్రెస్ తొలి జాబితాలో ఇప్పటి వరకు 4 లోక్‌సభ స్థానాలకు (మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జహీరాబాద్, నల్గొండ) అభ్యర్థులను ప్రకటించింది. ఇక వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, పెద్దపల్లి, భువనగిరి, చేవెళ్ల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, మెదక్, నిజామాబాద్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితా పెండింగ్‌లో ఉంది.
ఈ స్థానాలకు సంబంధించి ఆశావహులు ఎవరు? అక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది? వంటి అంశాలన్నింటిపై సోనియా, రాహుల్ గాంధీలతో రేవంత్ చర్చిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు ఎన్నికల ప్రచార అంశంపై కూడా చర్చించనున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సోనియా, రాహుల్ గాంధీలను సీఎం రేవంత్ ఆహ్వానించనున్నారు.

# చంద్రబాబుకు ఏపీ ఈసీ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 18 (అక్షరం న్యూస్) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా నోటీసులు జారీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులు పెట్టిందని వైఎస్సార్సీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన సీఈవో ముఖేశ్ కుమార్ మీనా చంద్రబాబుకి నోటీసులు ఇచ్చారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అసభ్యకర పోస్టులను 24 గంటల్లోగా తొలిగించాలని సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు.

# తెలంగాణ ప్రజలను ఎప్పటికీ మరిచిపోలేను.. తమిళిసై



తెలంగాణ ప్రజలందరు నా అన్నాదమ్ములు, అక్కాచెల్లెళ్ళు అని, ఎప్పటికీ తెలంగాణ ప్రజలను మరువనని తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ఇవాళ ఉదయం తెలంగాణ గవర్నర్ గా తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.. రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్మకి పంపారు. తెలంగాణ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా తమిళిసై కొనసాగిన విషయం తెలిసిందే..
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు నుంచి పోటీ చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి చెన్నైకు బయల్దేరారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్?లో మాజీ గవర్నర్ తమిళిసై మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలను వదిలేసి వెళ్తునందుకు బాధగా ఉంది.. కానీ తప్పడం లేదన్నారు. అందరితో కలుస్తూ ఉంటానని తెలిపారు. మరోవైపు.. తమిళనాడులో ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారనే మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమో దాటవేస్తూ వెళ్ళిపోయారు.

# లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

**కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికకూ..**
**ఈసీ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ చర్యలు**
**పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల విస్తృత తనిఖీలు**
**అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8.54 లక్షల ఓట్లు తొలగించాం**
**రాష్ట్రంలో ప్రస్తుతం 3.30 కోట్ల మంది ఓటర్లు**
**సీఈవో వికాసరాజ్ వెల్లడి**

హైదరాబాద్, మార్చి 18 : లోక్‌సభ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాసరాజ్ చెప్పారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో సీఈవో సోమవారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తు రవాణాపై నిఘా పెట్టామని, పోలీసులతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగాలు విస్తృత తనిఖీలు చేపడుతున్నాయని తెలిపారు. 24 గంటలు పనిచేసేలా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ఉంటే సంబంధిత పత్రాలను చూపాలని, లేదంటే సీజ్ చేస్తారని చెప్పారు. 35,385 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని.. 54,353 ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 8,54,491 ఓట్లు తొలగించామన్నారు. ఈ సారి ఓటర్ల జాబితాలో 18–19 ఏళ్ల యువ ఓటర్లు 8,87,717 మంది ఉన్నారని, 85 ఏళ్లు పైబడిన వారు 1,94,082బీ దివ్యాంగులు 5,26,340 మంది ఉన్నట్లు సీఈవో వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో చిన్న నియోజకవర్గం మహబూబాబాద్ అని, అతిపెద్ద నియోజకవర్గం మల్కాజిగిరి అని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వాడకూడదన్నారు. అభ్యర్థులు, పార్టీల నేతలు చేపట్టే రోడ్ షోలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలకు, స్కూల్ డ్రెస్‌లతో వచ్చేవారికి అనుమతి లేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల కోసం డీఈవో, ఆర్వో, పోలీసు అధికారులకు ఢిల్లీలో శిక్షణ ఇచ్చామని, మరికొంత మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ ఓటింగ్‌కు సంబంధించిన సమస్య తలెత్తిందని.. ఈ సారి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, పోలీసులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టి సారించామని వికాసరాజ్ తెలిపారు. ఈసారి పోస్టల్ ఓటింగ్‌ను కొత్త సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే 85 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు ఏప్రిల్ 22లోపు 'ఇంటి వద్దే ఓటు' కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘన, ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు విజిల్ యాప్‌ను, టోల్ ఫ్రీ నంబర్ 1950ను వాడుకోవాలని చెప్పారు. అదేవిధంగా పార్టీల ర్యాలీలు, సభలకు అనుమతులను సువిధ యాప్ ద్వారా తీసుకోవాలని సూచించారు. పత్రికలు, వార్తా చానళ్లు, సినిమా హాళ్లలో ప్రచార ప్రకటనలు, బల్క్ వాయిస్ మెసేజ్‌లు, బల్క్ వీడియో మెసేజ్‌లు చేయదలచిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. మొత్తం ఓటర్లు 3,30,00,088మహిళలు 1,65,87,134పురుషులు 1,64,10,22 థర్డ్‌జెండర్ 2,727



# నేడు రైతు వేదికలో పంటల అవగాహన కార్యక్రమం

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి18/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోమంగళవారం అయిజ మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని అయిజ మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీడియో కాల్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు ఆయిల్ ఫామ్ కూరగాయలు, వేసవి పంటల ఇతర పంటల గురించి, తెగుళ్ల పురుగుల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తామని, రైతులు నేరుగా సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు

# బొమ్మ వెంకన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి


**-టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి..**



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 18(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న వర్ధంతి సందర్భంగా అభిమానులు పలు రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ హుస్నాబాద్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న ఎంతో కృషి చేశారని అన్నారు. బొమ్మ వెంకన్న ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే హుస్నాబాద్ లో గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు హుస్నాబాద్ కు బస్సు డిపో, డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. హుస్నాబాద్ లో పేరుపొందిన నాయకులలో సగం కంటే ఎక్కువ మంది బొమ్మ వెంకన్న వద్ద శిష్యరికం చేసిన నాయకులే ఉంటారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా అన్ని పార్టీల నాయకులతో బొమ్మ వెంకన్న స్నేహపూర్వకంగా ఉండే వారన్నారు. బొమ్మ వెంకన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు హుస్నాబాద్ లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా గౌడ సంఘం అధ్యక్షుడు ఎన్నిక



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

మండలంలోని కుమ్మరిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడి ఎన్నిక ఎన్నికల అధికారి మహ్మద్ అస్సాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా మొత్తం 12 మంది సభ్యులకు గాను 10 మంది హాజరైయ్యారు 2 సభ్యులు గైర్హాజరు కాగ వీరికి ఎన్నికలునిర్వహించారు. అధ్యక్షుడు గా కొప్పులచంద్రయ్య,ఉపాధ్యక్షుడు గా కొప్పుల హనుమయ్య ను గౌడ సొసైటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి నియామకపత్రాన్ని అందచేశారు. అలాగే డైరెక్టర్లు గా కొప్పుల సత్తయ్య, కొప్పుల లక్ష్మయ్య,ఫకీరు రాజయ్య,వేల్పుల అంజయ్య,వేల్పుల అక్కవ్వ,భూసరాజుల రాజయ్య,కొప్పుల లింగయ్య,కొప్పుల రాజేశం లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ్ ల ఆశ యాలకు అనుగుణంగా నడుచుకుని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,( అక్షరం న్యూస్) మార్చి 18:**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ మంగలిబండతండ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడ చెరువు వాగు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను సోమవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఆక్రమంగా ఇస ఒక తరలిస్తున్న మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రంగు సంతోష్ తో పాటు ఇసుక లోడ్ చేస్తున్న కాయితాల వేణు మాదవ్, పరమేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు

# శ్రీనివాస్ గోమాసే ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం...

## పెద్దపల్లి నియోజకవర్గ నేతకానిలకు.. బండారి పిలుపు

**జ్యోతి నగర్ మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి తరఫున పోటీ చేస్తున్న శ్రీనివాస్ గోమాసేను వారి మెజార్టీతో గెలిపించుకుందామని అఖిలభారత నేతకాని మెహర్ హక్కుల పరిరక్షణ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వెంకటేష్ నేతకాని గెలిపించిన ఘనత మనదని గుర్తు చేశారు. ఈసారి కూడా నేతకానిలంతా తమ ఐక్యతను చాటుకోవాలని ఆయన అన్నారు. 2009లో పోటీ చేసిన శ్రీనివాస్ గోమాసే రెండు లక్షల 64 వేల ఓట్లు సాధించారని ఆయన గుర్తు చేశారు. అప్పుడు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన గోమాస శ్రీనివాస్ కు మళ్లీ ఈసారి జాతీయ పార్టీ టికెట్ దక్కిందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న నేతకాని మెహర్ కులస్తులంతా స్వచ్ఛందంగా పార్టీలకతీతంగా గోమాసను గెలిపించాలని కోరారు. మండల కమిటీలు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలు గ్రామ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మద్దతుగా నిలవాలని అన్నారు. నేత కాలనీలో ఐక్యత చాటడం ద్వారానే హక్కులు పరిరక్షించబడుతాయని యువకులు సిద్ధంగా ఉండాలని బండారి కనకయ్య అన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

**పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి**

**ప్రతి నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.18/ అక్షరం న్యూస్**

రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలు నందు ఎస్ పి రోహిత్ రాజ్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్ లతో కలిసి సంబంధిత నోడల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో నోడల్ అధికారులందరూ వారికి కేటా యించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి ని ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు. రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి కు ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్, ఆర్టీవో, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల యాప్ లతో పాటు, ఎంసీఎంసీ, సి- విజిల్ పై కంప్యూటరైజేషన్ శిక్షణ ఇవ్వాలని, కంప్యూటరైజేషన్ నోడల్ అధికారి కి ఆదేశించారు. పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా

కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్ పై సరైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారికి ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ ల ఏర్పాటు, సెక్టోరల్ అధికారుల నియామకం, తదితర విషయాలపై దృష్టి సారించాలని ఎస్పి రోహిత్ రాజ్ తో కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 48గంటలు, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకువెళ్లాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారి కి ఆదేశించారు. మీడియా మానిటరింగ్, ఎం సి ఎం సి కమిటీ, మరియు పెయిడ్ న్యూస్ వీటన్నిటి పై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలి అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులు అందరూ అన్ని నివేదికలను సకాలంలో నిర్దేశించిన ప్రకారం అందజేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఇఓ వెంకటేశ్వర చారి, ఎమ్మే అలీంజిల్లా మార్కెటింగ్ అధికారి, బి. బాబురావు జిల్లా వ్యవసాయ అధికారి, జైపాల్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, సుశీల్ కుమార్ డిఇఓ ఎన్ఐసి, ప్రసూన రాణి జడ్పీ సీఈవో, సయ్యద్ ఖుర్షిద్ జిల్లా కోపరేటివ్ అధికారి, సుమ ఎస్డిసి క్యాతన్ పల్లి, చంద్రమౌళి డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ భద్రాచలం, జీ తిరుపతయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న 32 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 18 (అక్షరం న్యూస్)**

మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామం మీదుగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పొరండ్ల గ్రామ శివారులో జిల్లా పౌర సరఫరాల అధికారులు పట్టుకున్నారు. అప్పుడప్పుడు వార్తా పత్రికలలో వస్తున్న అక్రమ రేషన్ కథనాలపై అప్రమత్తమైన పౌరసరఫరాల అధికారులు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా నేరుగా రంగంలోకి దిగారు.ఈ తరుణంలో టాటా ఏసీ ట్రాలీలో అక్రమ రేషన్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు వాహన తనికిలు నిర్వహించగా టిఎస్ 36టి 3228 నెంబర్ గల ట్రాలీ ఆటో ద్వారా తరలిస్తున్న సుమారు 32 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుబడగా,పట్టుబడ్డ బియ్యాన్ని సిద్దిపేట జిల్లాకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి గౌరీశంకర్, తిమ్మాపూర్ డిటిసిఎస్ ఎం.వేణుగోపాల్, కరీంనగర్ డిటిసిఎస్ సురేందర్, తిమ్మాపూర్ సిఎస్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాస్, కరీంనగర్ సిఎస్ ఇన్స్పెక్టర్ కమలేశ్వర్ పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేస్తే.. రాజ్యాంగాన్ని మారుస్తారు..

**కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 18(అక్షరం న్యూస్):**

పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కర్ణాకర్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పాలని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి, దేశాన్ని సర్వనాశనం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ ఖజానాను ప్రైవేట్ వ్యాపారస్తులకు తాకట్టు పెట్టారని ఎద్దేవా చేశారు. దళితులకు ప్రాముఖ్యత ఇవ్వని భాజపా, భారత రాజ్యాంగం జోలికి వెళితే సహించేది లేదని హెచ్చరించారు.

## ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 18/అక్షరం న్యూస్:-**

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,ఎస్సై వంశీధర్ ప్రజలను కోరారు.ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ఎన్నికల సందర్భంగా ఎక్కడ కూడా సమస్యలు సృష్టించకూడదని,ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటించాలని,వ్యక్తిగత దూషణలు,ప్రతిష్టకు ఇబ్బంది కలిగే విధంగా విమర్శలు చేయకూడదని చెప్పారు.పోలింగ్ సందర్భంగా ఇలాంటి సమస్యలు లేకుండా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...



## ఖమ్మం లో ఐటిడిఏ వెంటనే ఏర్పాటు చేయాలి. భూక్య కృష్ణ



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 18 /అక్షరం న్యూస్ :/**

సోమవారం గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం మూడు గన్యా నాయక్ అధ్యక్షతన కూసుమంచి మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం అభివృద్ధి ఉపాధి విద్య వైద్యం గిరిజనులకు అందుబాటులో రావడం కోసం వెంటనే ఖమ్మంలో ఐటిడిఎ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘ నాయకులు భూక్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల లో పొంగులేటి అనుచరుడికి దక్కని అవకాశం





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 18 /అక్షరం న్యూస్ :/**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా విధేయత చూపుతున్న వైరాకు చెందిన మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కు సముచిత స్థానం లభించలేదు. ఆదివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ కార్పొరేషన్ పోస్టులు రాజశేఖర్ కు అవకాశం లభించలేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 2013వ సంవత్సరంలో వైసీపీలో చేరినప్పటి నుంచి అతని అనుచరుడుగా రాజశేఖర్ కొనసాగుతున్నారు. 2014 2018 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేల గెలుపులో రాజశేఖర్ కీలక పాత్ర పోషించారు. పొంగులేటి సహకారంతో గెలిచిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలో చేరి రాజశేఖర్ కుటుంబంతోపాటు పొంగులేటి వర్గీయుల పై రాజకీయంగా కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. పోలీస్ కేసులు ఎదుర్కొన్నారు. 2023వ సంవత్సరం జనవరిలో శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడారు. ఆ సమయంలోనే మార్కెఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఉన్న రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి అధికార పార్టీని వీడారు. రాష్ట్ర స్థాయి పదవికి ఆయన రాజీనామా చేశారు. శ్రీనివాస్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైనప్పటి నుంచి ఆయన విధేయుడుగా ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్న రాజశేఖర్ కు నామినేటెడ్ కార్పొరేషన్ పోస్టులో అవకాశం లభిస్తుందని అందరూ భావించారు. అయితే అనూహ్యంగా ఆయన కార్పొరేషన్ పదవి లభించకపోవడం వైరా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశ మిగిలిచ్చింది. అయితే రాజశేఖర్ రాజకీయ భవిష్యత్తుకు పొంగులేటి ఎలాంటి బాటలు వేస్తారో వేసి చూడాలి మరి.

## బెల్ట్ షాప్ నిర్వాహకుల బైండోవర్

**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 18 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండల పరిధిలోని మన్నెంపల్లి, మల్లాపూర్, పొలంపల్లి గ్రామలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని సోమవారం ఎక్సైజ్ శాఖ సీఐ సింగిడి బాబా డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్ ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ దృష్ట్యా బెల్ట్ షాప్ నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.నిబంధనలను అతిక్రమించిన వారికి రెండు లక్షల జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.



## వడగళ్ల వాన బీభత్సం.. ఆందోళనలో అన్నదాత







**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-18(అక్షరం న్యూస్)**

ఆరుగాలం కష్టించి పడించిన పంట చేతికి రావడానికి రైతులు అనేక రకాల అవస్థలు పడుతున్నారు ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మొఱ్ఱయి పల్లి,పోతుగల్, తెర్లు మద్ది గూడెం తదితర గ్రామాల్లో వడగళ్ల వాన, గాలి బీభత్సం సృష్టించాయి. పలు ప్రాంతాల్లో పెద్దఎత్తున వడగళ్లు కురవడంతో రోడ్లన్నీ తెల్లని తివాచీ పరిచినట్లు కనిపించాయి. పెద్దఎత్తున కురిసిన వడగళ్ల వానకు పంటలు దెబ్బతినగా.. గాలి బీభత్సానికి చేతికి వచ్చిన పంట నెల పాలైంది రోడ్లపై మంచు మాదిరిగా వడగళ్లు పేరుకుపోయాయి. అకాలంగా కురిసిన వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయి. కొద్దిరోజుల్లోనే పంట చేతికొస్తుందనుకుంటుండగా.. గాలివాన తీవ్ర నష్టం కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వడగండ్ల వాన.. కర్షకులకు కడగండ్లనే మిగిల్చింది ముందుగా బలమైన ఈదురు గాలులతో ప్రారంభమై.. వడగండ్ల వాన కురిసింది. పెద్ద పెద్ద మంచుగడ్డలు పడటంతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. కొన్ని చోట్ల గింజలు రాలిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది

**కరెంట్ పోల్ విరిగిపడి వ్యక్తి మృతి**

ముస్తాబాద్ కొత్త బస్టాండ్ లో ఈదురుగాలులు ,రాళ్ల వర్షంతో పెద్ద చెట్టు విరిగి కరెంట్ పోల్ పై పడి,ఆ కరెంటు పోల్ విరిగి ఎల్సాని ఎల్లయ్య( 52 )అనే వ్యక్తి పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు బస్టాండ్ దగ్గర ఉన్న టీ స్టాల్ దగ్గర ఎల్లయ్య నిలిచి ఉండడంతో ఆకస్మాత్తుగా చెట్టు విరిగి స్తంభంపై పడి స్తంభము విరిగి టీ స్టాల్ మీద పడి టీ స్టాల్ పూర్తిగా ధ్వంసం అయింది టీ స్టాల్ లో ఉన్న దుకాణదారులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు మృతినికి భార్య రేణుక కొడుకు చరణ్, కూతురు కవిత ఉన్నారు కూతురు కు వివాహం కాగా కుమారుడు చదవుకుంటున్నాడు.పోలీసులు సంఘటన స్థలానికి మృతదేహాన్నీ పోస్టుమార్టం కు తరలించారు

## కౌన్సిలర్లకు సంబంధం లేకుండా పనులు

**జేసీకీ పిర్యాదు చేసిన కౌన్సిలర్లు**



**మెదక్ బ్యూరో /నర్సాపూర్ /మార్చి18(అక్షరం న్యూస్):**

గతంలో ఉన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు మరియు మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ గారు పార్టీలకతీతంగా అన్ని వార్డులకు సరి సమాన నిధులు కేటాయించారు. కానీ ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ టియూ ఎఫ్ ఐ డీ సి నిధులు బిజెపి వార్డు కౌన్సిలర్లకు సంబంధం లేకుండా మమ్మల్ని సంప్రదించకుండా తాను ఇష్టా రీతిగా చైర్మన్ గారు తన సొంత ఆస్తిగా వ్యవహరిస్తున్నాడు.

## అనారోగ్య సమస్యలు తట్టుకోలేక వృద్ధుడు ఆత్మహత్య...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 18/అక్షరం న్యూస్:-**

అనారోగ్య సమస్యలు భరించలేక ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో సోమవారం నాడు చోటుచేసుకుంది.ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు చంద్రయ్య(63) గత నెల రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు.ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.మృతుని కుమారుడు రామ్మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వంశీధర్ తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు...

## యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మర్చి 18 /అక్షరం న్యూస్ :/**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు కేతినేని వేణు పాల్గొన్నారు



# వందేళ్ల తరువాత హెూలీరోజు చంద్రగ్రహణం.. ఇక ఈ రాశుల వారు కోటీశ్వరులే...



100 సంవత్సరాల తర్వాత తొలిసారిగా హెూలీ రోజు చంద్రగ్రహణం.. ఈ రాశుల వారికి మహారాజయోగం ప్రారంభం..కోటీశ్వరులు అవకుండా ఎవరూ ఆపలేరు.. ఈ ఏడాది హెూలీ రోజు పౌర్ణమి నాడు ( మార్చి 25) చంద్రగ్రహణం రానుంది.ఈ గ్రహణం దాదాపు 100 సంవత్సరాల తర్వాత ఏర్పడబోతోంది. ఈ సందర్భంగా పలు రాశుల వారికి శుభ, అశుభ ఫలితాలు లభించనున్నాయి. మీరు కనుక కింద పేర్కొన్న రాశుల్లో ఉన్నట్లయితే ఇది మీకు శుభవార్త అనే చెప్పాలి. ఎందుకంటే హెూలీ పండగ ఈ రాశుల జీవితాల్లో రంగులు నింపనుంది. మీరు ఆ రాశుల్లో ఉన్నారో లేదో చెక్ చేసుకోండి.హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది ఫాల్గుణ మాసంలో శుక్ల పక్ష పౌర్ణమి రోజున హెూలీ వేడుకలను జరుపుకుంటారు. ఈసారి మార్చి 25వ తేదీ సోమవారం నాడు ఈ సంబురాలను జరుపుకోనున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, హెూలీ పండుగ రోజునే కన్యరాశిలో చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. ఈ సమయంలో మీన రాశిలో సూర్యుడు, రాహువు, కుంభంలో శుక్రుడు, కుజుడు, శని ఉంటారు. అయితే 100 సంవత్సరాల హెూలీ రోజున వచ్చిన ఈ చంద్ర గ్రహణం సమయంలో కొన్ని రాశుల వారికి విశేష ప్రయోజనాలు లభించనున్నాయి.మేష రాశి: ఈ రాశి వారికి కొత్త ఏడాది 2024లో మొదటి చంద్ర గ్రహణం కారణంగా ఆర్థిక పరంగా మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. ఉద్యోగులకు పురోగతి లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రాశివారు అనేక రంగాల్లో విజయం సాధిస్తారు. మీకు ఆకస్మిక దనలాభం ఉంటుంది. పూర్వీకులకు మంచి ఆస్తి లభిస్తుంది. చాలా కాలంగా మీకు రావాల్సిన బకాయిలన్నీ తిరిగి వస్తాయి. ఈ కాలంలో మీ ఆదాయం పెరుగుతుంది. మీ ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతుంది.మిధున రాశి: ఈ రాశి వారికి మొదటి చంద్ర గ్రహణం సమయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు పెండింగులో ఉన్న పనులు పూర్తయ్యే అవకాశం కలదు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.. మీ ఆరోగ్యం బాగుంటుంది. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, విశ్వాసం పెరుగుతుంది. వైవాహిక జీవితంలో సమయం అనుకూలంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి నుంచి మద్దతు లభిస్తుంది.సింహ రాశి: జ్యోతిష్య శాస్త్రం ప్రకారం... ఈ రాశి వారు హెూలీ రోజున చంద్ర గ్రహణం కారణంగా అనేక ప్రయోజనాలు పొందొచ్చు. మీరు వ్యక్తిగత జీవితంలో చాలా సంతోషంగా ఉంటారు. మీ డబ్బులను తెలివిగా ఖర్చు చేయడంతో... చాలా డబ్బును ఆదా చేస్తారు. పెట్టుబడి పెట్టేందుకు ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. ఈ కాలంలో పెట్టిన పెట్టుబడి వల్ల అనేక లాభాలొస్తాయి. మీ ఆర్థిక పరిస్థితి బలోపేతం అవుతుంది.

తులారాశి: ఈ రాశి వారికి హెూలీ వేళ చంద్ర గ్రహణం కారణంగా శుభ ఫలితాలొస్తాయి. సమాజంలో గౌరవం పెరుగుతుంది. భూమి లేదా వాహనం కొనుగోలు చేసే అవకాశం ఉంది. మీ వ్యాపార పరిస్థితి బలంగా ఉంటుంది. మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పాత ఆస్తులను విక్రయించడం ద్వారా ఆర్థిక లాభాలొస్తాయి . మీ కెరీర్‌లో శుభవార్తలు అందుకుంటారు, విద్యార్థులు కూడా పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో సంతృప్తిని పొందుతారు, డబ్బు ఆదా చేయడంలో విజయం సాధిస్తారు. రాజకీయ రంగంలో పనిచేసేవారు గుడ్ న్యూస్ వింటారు.

మకర రాశి:ఈ రాశి వారికి హెూలీ వేళ చంద్ర గ్రహణం ఏర్పడటంతో అద్భుతమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. వివిధ రంగాలలో అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గొప్ప విజయం లభిస్తుంది. మీ తల్లిదండ్రుల నుంచి మద్దతు లభిస్తుంది

# బీఆర్ఎస్‌లో మిగిలేది 2బీహెచ్‌కే వైరల్‌గా టీ కాంగ్రెస్ ట్వీట్




బీఆర్ఎస్ లో పార్టీలో మిగిలేది 2 బీహెచ్ కే అంటూ టీ కాంగ్రెస్ ట్వీట్ చేసింది. 2బీొబాపు, బేటా, హెచొహరీశ్ రావు, కో కవిత అంటూ ట్విట్టర్ వేదికగా పేర్కొంది.ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన విషయం తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలవటం, అధికారం కోల్పోవడం తో నాయకులు కాంగ్రెస్, బీజేపీల్లో చేరుతున్నారు. నేను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుందని ఇటీవలే రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించగా అంతలోనే బీఆర్ఎస్ కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.రి బాటలోనే మరికొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పార్టీ మారబోతున్నారని, దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారబోతున్నదని అనే ప్రచారం వేళ ఈ ట్వీట్ ఆసక్తిగా మారింది. కాగా వంద రోజులు పూర్తిగా పాలనకే టైమ్ కేటాయించామని కానీ తమ ప్రభుత్వాన్ని పడగొడతామంటూ ప్రతిరోజు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలని తిప్పి కొట్టడంలో నా రాజకీయం చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా టీ కాంగ్రెస్ చేసిన ట్వీట్ పై ఆసక్తి నెలకొంది.

# హైదరాబాద్‌లో వర్షం.. కూల్ వెదర్‌లో ఎంజాయ్



హైదరాబాదలో వాతావరణ ఒక్కసారిగా మారింది. కూల్ వెదర్ వచ్చేసింది. కొన్ని రోజులుగా మండే ఎండలతో ఇబ్బంది పడిన జనం.. చల్లటి గాలులతో ఎంజాయ్ చేస్తున్నారు.హైదరాబాద్ సిటీలోని కొన్ని ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. మియాపూర్, చందానగర్, కూకట్ పల్లి ఏరియాల్లో జల్లులు పడ్డాయి. ఎండాకాలం ప్రారంభంలోనే మండే ఎండలతో బెంలేతెత్తిన జనానికి ఇది కొంచెం రిలీఫ్.. మరో మూడు, నాలుగు రోజులు ఇలాంటి కూల్ వెదర్.. హైదరాబాద్ సిటీలో ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. 2024 మార్చి 18న సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ దంచికొట్టగా సాయంత్రానికి వాతావరణం మారిపోయింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. మాడు పగిలే ఎండలతో విలవిలలాడిన ప్రజలు వర్షం కురవడంతో కాస్త రిలాక్స్ అయ్యారు. వాతావరణం చల్లబడటంతో సేదతీరారు.మియాపూర్, చందానగర్ లో చిరుజల్లులు పడ్డాయి. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్, ఐడీపీయల్, షాపూర్ నగర్, జీడిమెట్లలో వర్షం పడింది. అటు సంగారెడ్డి జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోయిన ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. పటాన్ చెరు, రామచంద్రాపురం, బిహెచ్ఎల్ పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా కూల్ వెదర్ కంటిన్యూ అవుతుంది. ముఖ్యంగా జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, జనగాం, సంగారెడ్డి, యాదాద్రి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. చిరు జల్లులు పడుతున్నాయి. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# సంపన్నుల పెట్టుబడులూ స్థిరాస్తిపైనే



దిల్లీ: సంపాదించే ఆదాయంలో కొంత భాగాన్ని పెట్టుబడి పెట్టడం అందరూ చేసేదే. మధ్య తరగతి వారు స్థిరాస్తి, పసిడి వంటి వాటిల్లో పెట్టుబడి పెడుతుంటారు.కోట్ల రూపాయల నికర విలువ కలిగిన సంపన్నులూ అందుకు భిన్నమేమీ కాదు. తమ సంపదలో 32 శాతాన్ని దేశ, విదేశాల్లోని స్థిరాస్తులు/నివాసాలపైనే ఖర్చుపెడుతున్నారు.'ది వెల్త్ రిపోర్ట్ 2024' పేరిట విడుదల చేసిన నివేదికలో స్థిరాస్తి కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఈ విషయాన్ని వెల్లడించింది. నివేదికలోని ముఖ్యాంశాలు..దేశంలోని అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్(యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) అంటే 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.250 కోట్లు) అంత కంటే అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు.. తమ సంపదలో 32 శాతాన్ని నివాస స్థిరాస్తిపైనే పెడుతున్నారు.సగటున ఒక్కో సంపన్నుడు 2.57 ఇళ్లు కలిగి ఉన్నారు. 2023లో తమ అదనపు ఇళ్లను 28% మంది అద్దెకిచ్చారు.2024లో 12% మంది కొత్త ఇల్లు కొనుగోలు చేశారు. గతేడాదీ ఇంతే మంది కొత్త ఇంటిని తీసుకున్నారు. అంతర్జాతీయంగా 2024లో 22% మంది మరో ఇంటిని సొంతం చేసుకున్నారు.అగ్రగామి 10 విలాస నివాస మార్కెట్లలో ముంబయి కూడా ఉంది. ఈ జాబితాలో మనీలా(26% వృద్ధి) అగ్రగామిగా ఉండగా.. దుబాయ్(16%) రెండో స్థానానికి దిగి వచ్చింది. బహమాస్(15%), అల్గేర్వ్(12.3%), కేప్ టౌన్(12.3%) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.2022లో దిల్లీ 77వ ర్యాంకులో ఉండగా.. 4.2% వృద్ధితో 37వ స్థానానికి చేరింది. 2.2% వృద్ధితో బెంగళూరు కూడా 63వ స్థానం నుంచి 59కి చేరింది.100 నివాస మార్కెట్లలో 80 సానుకూల వృద్ధిని కనబరచాయి.అమెరికా(3.6%)తో పోలిస్తే ఆసియా పసిఫిక్(3.8%) బలంగా కనిపిస్తోంది.

విలాస వస్తువులపైనా..సంపన్నులంటే గుర్తుకొచ్చేదే విలాస వస్తువులు. వీరు తమ వద్ద పెట్టుబడి పెట్టదగ్గ సంపదలో 17 శాతాన్ని విలాస (లగ్జరీ) వస్తువులపై వెచ్చిస్తున్నారు. వాచీలు, కళాఖండాలు, ఆభరణాలపై ఖర్చు చేస్తున్నారని నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. క్లాసిక్ కార్లు, లగ్జరీ హ్యాండ్‌బాగ్‌లు, వైన్, అరుదుగా లభించే విస్కీ, ఫర్నీచర్, వజ్రాలు, నాణేలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్త ధోరణిని పరిశీలించినప్పుడు విలాస వాచీలు తొలిస్థానంలో ఉండగా.. క్లాసిక్ కార్లు రెండో స్థానంలో ఉన్నాయి.

2023లో కళాఖండాల్లో పెట్టుబడులు 11% ప్రతిఫలాన్ని ఇవ్వగా.. 10 ఏళ్ల కాలానికి అరుదుగా లభించే విస్కీ దాదాపు 280% ప్రతిఫలాన్ని ఇచ్చిందని నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ పేర్కొంది.అయిదేళ్లలో 50% పెరగనున్న సంపన్నులు,గతేడాదిలో 13,263 మంది,అంతర్జాతీయంగా 6.26 లక్షల పైమాటే,భారత్‌లో సంపన్నుల సంఖ్య 2022తో పోలిస్తే 2023లో 6% పెరిగి 13,263కు చేరింది. అయిదేళ్లలో అంటే 2028 కల్లా వీరి సంఖ్య 50.1% పెరిగి 19,908కు చేరుతుందని నైట్‌ఫ్రాంక్ అంటోంది. 2024లోనూ తమ సంపద పెరుగుతుందని 90% మంది యూహెచ్ఎన్‌డబ్ల్యూఐలు భావిస్తున్నారు. సంపద వృద్ధి 10% కంటే ఎక్కువే ఉంటుందని 63% మంది అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయంగా చూస్తే వచ్చే అయిదేళ్లలో 28.1% వృద్ధితో 8,02,891 మంది సంపన్నులు అవుతారని ఆ సంస్థ పేర్కొంది. 2023లో 4.2% వృద్ధితో వీరి సంఖ్య 6,26,619కి పెరిగింది.సంపన్నుల సంఖ్య వృద్ధి విషయంలో తుర్కియే(9.7%) అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాత అమెరికా(7.9%), భారత్(6.1%), దక్షిణకొరియా(5.6%), స్విట్జర్లాండ్(5.2%) ఉన్నాయి.




# స్వల్ప లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు.. నిఫ్టీ ఏ 21,960




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.కొనుగోళ్ల అండతో కాసేపటికే పుంజుకొని స్వల్ప లాభాల్లోకి ఎగబాకాయి. ఉదయం 9:28 గంటల సమయంలో సెన్సెక్స్ 89 పాయింట్ల లాభంతో 72,394 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 10 పాయింట్ల స్వల్ప లాభంతో 21,960 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.82.88 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్‌-30 సూచీలో రిలయన్స్, ఎం అండ్ ఎం, టైటన్, మారుతీ, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ ప్రధాన సూచీలు ప్రతికూలంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.54 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం నికరంగా రూ.1,879.23 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు ' రూ.1,827.45 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

# బి ఆర్ ఎస్ బాయ్ కాంగ్రెస్ కు హాయ్

- రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బీఆర్ ఎస్ పార్టీ
- రాజేంద్రనగర్ లో రంగులు మారుతున్న రాజకీయం
- ఆ నాయకుని మార్పే ఆలస్యం
- కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న బీఆర్ ఎస్ కేడర్
- అధికార మార్పిడి జరగగానే పక్క చూపులు చూస్తున్న బీఆర్ ఎస్ నాయకులు
- నియోజకవర్గంలో బలపడుతున్న కాంగ్రెస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పెరుగుతుంది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే స్థానికంగా ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. ఎక్కడైనా అధికార పార్టీ నాయకుల హవా కొనసాగుతుందనే ఆశతో అధికారం మారగానే నాయకులు సైతం పార్టీ ఖండువాలను మారుస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రధాన పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకోగా మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకునేందుకు ఊవిళ్లు ఊరుతున్నారు. అసలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇటీవల బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యాక అధికార మార్పిడి జరుగుతుందని చెప్పడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సైతం ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని మొదలు పెట్టింది. ఆపరేషన్ ఆకర్ష్ సెగ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైతం తాకే అవకాశాలు గట్టిగానే కనిపిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ అధికారం చేపట్టాక స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పేరు చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో పాటు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ బీఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే సైతం త్వరలోనే కారు దిగి హస్తం గూటికి చేరుతారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది.

ఈ నేపథ్యంలో కొంత మంది కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. బీఆర్ ఎస్ పార్టీని ఒక్కొక్కరుగా వీడుతుండటం తో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కారు ఖాళీ అయ్యే సూచనలు బాగా కనిపిస్తున్నాయని స్థానికంగా చర్చ సాగుతుంది. ఎమ్మెల్యే కారు దిగితే స్థానికంగా కారు షెడ్డుకే వెళ్తుందని స్థానికంగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ గూటికి చేరుతారనే వార్తలు గట్టిగా వినిపిస్తుండటంతో స్థానికంగా కింది స్థాయి నాయకులు ఎటు పాలుపోని పరిస్థితిలో పడిపోయారు.

**అధికారం పోగానే బీఆర్ ఎస్‌కు బై..బై..!**

రాష్ట్రంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కాగా బీఆర్ ఎస్ పార్టీ సైతం గట్టిగానే పోటీనిచ్చినప్పటికీ అధికారం లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ ఎస్ పార్టీ నాయకులను ఆకర్షించడం మొదలు పెట్టారు. దీంతో బీఆర్ ఎస్ పార్టీ ఖాళీ కావడం మొదలైంది. ఈ ట్రెండ్‌ను కొనసాగిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. నార్సింగి, మణికొండ, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో టిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నాయకులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బండ్లగూడ మేయర్ తో పాటు మరి కొంతమంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా మరికొంత మంది నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు పార్టీని అంటి పెట్టుకొని ఉన్న నాయకులు అధికారం పోగానే అధికార పార్టీలోకి మారుతుండడంతో కొంతమంది కిందిస్థాయి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-మండలంలోవివిధ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యారు.మండలంలో327 మంది విద్యార్థులకు గాను 327 మంది విద్యార్థులకు హాజరు అయ్యారని, మండలంలోని కుమ్మరపల్లి ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రంలో 272 మంది,చెగ్యంజిల్లా పరిషత్ హై స్కూల్ పరీక్ష కేంద్రంలో 55 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు .ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు వసతులను ఏర్పాటు చేసినట్లు,ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరెండేట్ గా రాధరాణి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్, అదనపు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా రాజమణి వ్యవహరించినట్లు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు అంకం శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ :

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ వీవర్ కార్యదర్శి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారిగా పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మస్న రవి, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను నియమించడం ఆహ్వానించదగ్గ విషయమని రాజేంద్ర నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, కాంగ్రెస్ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు అశోక్ యాదవ్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తన కష్టాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన తనను గుర్తించి తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఫాహీం ఖురేషి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి , దుర్గేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నవీన్ కుమార్, జల్లిల వెంకటేష్, కిరణ్, మైలారం శ్రీనివాస్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షులు డి.ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలెప్‌మెంట్ కో ఆపరేటివ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలెప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మెన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ నియమితుల కావడంతో ఎన్‌ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీకాంత్, ఉదయ్, పొన్న సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్ బృందం పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ లను సత్కరించిన పెద్దపులి కిషన్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ : తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నామినేట్ అయిన బొర్ర జ్ఞానేశ్వర్ మరియు అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా తో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ మన్నె గండయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దులు దాటిన డా జమాల్ ఖాన్ సహాయం




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 18/ అక్షరం న్యూస్ : ముస్లింల పవిత్ర రంజాన్ నెల సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా రోజా ఉపవాసాలను చేయాల్సి ఉండగా పేదలు మధ్యతరగతి చెందిన ముస్లిం కుటుంబాలు శ్రామికుల ఉపవాసాలు నిర్వహించేందుకు నిత్యావసరాలు అవసరం అవుతున్న నేపథ్యంలో వారి ఉపవాసాలు కొనసాగించేందుకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం, కేజీ పంచదార, మంచి నూనె లీటర్, కేజీ కందిపప్పు,ఉప్పు, కారం తదితర నిత్యవసరాలను చత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కుంట ప్రధాన మసీదులో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ నెల ఉపవాస రోజా లను అల్లా తాళ అందరిపై విధిగా చేశారని పేదలు బడుగు బలహీన వర్గాలల్లో ఆకలి దప్పులు ఎలా ఉంటాయో ధనికులకు బోధపడేలా చేసేందుకు మరియు దైవం అనుగ్రహం కలిగేలా మనిషిలో ప్రేమ, భక్తి భావం, పరోపకారం దాన గుణంతో పాటుగా మనసులో మాలిన్యాలను తొలగించేందుకు రోజా ఉపవాసాలు ఎంతగానో తోడ్పడతాయని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో నుండి ఎంతో కొంత ఇతరులకు దానం చేయడం ద్వారా తాను సంపాదించిన సంపద స్వచ్ఛంగా కలుషితం లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ సయ్యద్ సుబహాని, గ్రామ పెద్దలు ఇమామ్, సాబీర్ భాష, అబ్రార్ ఖాన్, సిబ్బంది అజీజ్, సమీర్, ఎస్.కె షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దళితులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి అల్లాడి పాల్ రాజ్ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 18/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఎంపీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్టరవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ .... భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న రాజకీయంగా దళితుల తలరాతలు మారటం లేదని, అగ్ర కులపరిపాలనసాగుతుందని, ఎక్కువ మెజార్టీ ఉన్న దళితులకి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్న చూపు చూస్తున్నారని, దళితుల ఓట్లతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకొని దళితులను చిన్నచూపు చూడడం దారుణమని అన్నారు. దళితులు ఓట్లు వేయడానికి తప్ప రాజకీయానికి పనికి రారా అని ప్రశ్నించారు. దళితుల పార్టీ అని చెప్పుకునే పార్టీలో కూడా దళితులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేయడం బాధాకరమని, గత ప్రభుత్వ మాదిరిగానే ఆధిపత్య కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగడంబాధాకరమని, తెలంగాణలో జనాభా లేని కులాలకు ఎక్కువ నామినేట్ పోస్టులు ఇచ్చి అధిక జనాభా ఉన్న దళితులకు ఒక నామినేట్ పోస్ట్ ఇచ్చి అవమానించడం సరైన పద్ధతి కాదని, ప్రభుత్వం దళితుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, జనాభాకు అనుగుణంగా నామినేట్ పోస్టులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, మురికి శీను, కుసినిమంజువాని, జయమ్మ, సుహాసిని, రాణి, సువర్ణ,రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక భక్తులకు ఉచిత దర్శనం నిర్ణయం అభినందనీయం

**షేక్ అజీమ్,టీడీపి ప్రధాన కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 18/ అక్షరం న్యూస్ : రామాలయంలో స్థానిక భక్తులకు ఉచిత దర్శనం కల్పించడమే కాకుండా, ప్రత్యేక సమయాన్ని కేటాయించడం పట్ల టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్.కె అజీమ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక భక్తుల సౌకర్యార్థం రామాలయం ఈవో తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి ఈఓ చేస్తున్న కృషి పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, నూతలపాటి దాసన్న, పోటు వెంకటేశ్వరరావు, కృష్ణ, రాము, శ్రీనివాస్, చుక్కమ్మ, గౌతమి, సీత, మనీ, రమణ తదితరులు పాల్గొన్నారు

## కోర్కెలు తీర్చే కొండంత దేవుడు

**ముడుపులు కట్టి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎందరో ..**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం / మార్చి 18/ అక్షరం న్యూస్ : భద్రాద్రి దివ్యక్షేత్రం లో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహుని సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో భక్తజన సంద్రంగా మారుతున్నది. ఈరోజు పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవడం తో ఉదయం నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వామి వారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరిగినది. ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరడంతో పాటు విద్య ఉద్యోగాలలో కూడా విజయం సాధించడం తో దేశ నలుమూలల నుండి అనేక మంది భక్తులు వచ్చి స్వామి వారికి ముడుపులు కడుతూ పూజలు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి ఎన్నో లీలలు చూపుతున్నాడని ఇక్కడ ముడుపులు కట్టిన ఎంతో మందికి గత కొన్ని సంవత్సరాలనుండి విశేష ఫలితాలు వస్తున్నాయని అన్నారు అలానే ఈరోజు పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడం తో ఉదయం నుండే సాలగ్రామ సన్నిధి సందడిగా మారిందని అన్నారు అంతేకాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక పాఠశాలల నుండి గత కొన్నిరోజులుగా అనేక మంది విద్యార్థులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు ప్రతి సంవత్సరం 41 రోజులపాటు మేధాసూక్త పారాయణం, సరస్వతి హోమం, హయగ్రీవ అర్చన నిర్వహిస్తుంటామని అన్నారు.

# పదో తరగతి పరిక్షార్థులకు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి

- రాగంపేట నుంచి ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాల వరకు ప్రయాణ సౌకర్యం ని కల్పించిన ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణా రెడ్డి



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 18 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముప్పై మంది పదో తరగతి విద్యార్థిని,విద్యార్థులకు రాగంపేట గ్రామానికి చెందిన ఎంపీటీసీ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డికృష్ణారెడ్డి ప్రతి సంవత్సరం మాదిరిఈ సంవత్సరం కూడా పరీక్షా కేంద్రాలకు వెళ్ళడానికి ఆటో సౌకర్యంకల్పించారు.
ఈ సందర్భంగా ఆయన గ్రామ పెద్దలతో కలసి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియ చేసిమంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముంజాల అశోక్, సింగసాని కనకయ్య, గుండె వెంకటేష్, ఐతరవెని మల్లేశం, గొల్లపల్లి మునిందర్ముత్యాల శ్రీనివాస్, కనకయ్య, మేకల రాములు, తిరుపతి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## శారదా విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 18/ అక్షరం న్యూస్ : విద్యార్థి దశ నుంచే విద్య గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణిలు అన్నారు. నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారధావిద్యానికేతన్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సంఘ సేవకురాలు అనితతో కలిసి హజరైయ్యారు. ఈ సంరద్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ అనేది ప్రీస్కూలర్ జీవితంలో ఒక ప్రత్యేక మైలురాయిన్నారు. రాబోయే సంవత్సరాల్లో నేర్చుకునేలా వారిని ప్రోత్సహించడానికి ఒక అద్భుతమైన మార్గం. ఇది పాఠశాలో జీవితానికి కొత్త కోణాలను జోడించే కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. చిన్న పిల్లలు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని వివరించారు. యూకేజీ పూర్తి చేసుకున్న 52 మంది విద్యార్థులకు డిప్లొమా(ప్రైమరీ) సర్టిఫికెట్లు, మెమోంటోలను ప్రిన్సిపల్ నీరజ అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ వెంకటేష్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన డా.పెరుమాండ్ల రామకృష్ణ ఎంపి ఆస్పిరెంట్



వరంగల్ జిల్లా /హైదరాబాదు/అక్షరం న్యూస్ :నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాగరి ప్రీతం వరంగల్ ఎంపి ఆస్పిరంట్ డాక్టర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిననారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్సీ కార్పొరేషన్ నాగరి మాట్లాడుతూ ఎస్సీల్లో ఉండబడే ప్రతి ఒక్క కుటుంబాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆదుకొని యొక్క ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం తోడ్పడుతానని ఇచ్చిన మాట కాంగ్రెస్ తప్పదని మాట ఇచ్చిందంటే నిలబెట్టుకుంటుంది తప్ప మాట తప్పదనే విధంగా ఎస్సీ కార్పొరేషన్ కు నీ విధాలుగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన వారిలో ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గౌర్రె మహేందర్ అంబాల స్వామి చల్ల మల్లికార్జున్ ఆరూరి సాంబన్న నందిపాక భాస్కర్ తలకోట్ల రమేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..





## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని పై అభిమానంతో కాంగ్రెస్‌లో చేరికలు

హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ : లష్కర్ సింగారం లో డివిజన్ కు చెందిన సుమారు 100 మంది నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక... రోజున లష్కర్ సింగారం లో డివిజన్ కు చెందిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులూ ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భాంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీల పై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు జరుతున్నాయి.బడుగు బలహీన వర్గాల, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ధ్వారా నే సాధ్యం అని అన్నాడు.బిఆర్ఎస్ పాలనకు విసుగు చెందిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పునిచ్చారు.గ్రేటర్ డివిజన్లలో గత ప్రభుత్వం అభివృద్ధి చేసిందేమీ లేదు , డివిజన్లలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు,యువత తెరాస బిజేపి ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారన్నాడు.కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం, అందుకె కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలను నమ్మి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేసిందని అన్నాడు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా పని చేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలనీ అన్నాడు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రేణుకుంట్ల ప్రవీణ్, పుల్ల చిన్న, ఎర్ర శరత్, రేణుకుంట్ల కిరణ్, నద్దునూరుని రవి, శిలువేరు నరేష్, శిలువేరు బాబు,. ఎర్ర టోనీ అల్వాని రమేష్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాబా భాయ్, మాజీ డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజ్ ఉల్లా బేగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎర్ర కావ్య మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.పి. ఆనంద్. ఎర్ర మహేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బొక్కల సదానందం, చిల్పూరి శ్యామ్, ఆరూరి రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు,

# ఎంపీ ఇండిపండెంట్ అభ్యర్థి సోయం కన్నా రాజు పోటీ

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 18 /అక్షరం న్యూస్ : ఇండిపెండెంట్ మహబూబాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్న ఆదివాసి నిరు పేద కుటుంబం నుండి వచ్చి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి వరకు చేరుకొని గత పది సంవత్సరాలుగా తను చేస్తున్న ఉద్యోగాన్ని కూడా వదిలి ఆదివాసి హక్కులు చట్టాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో కుటుంబ సభ్యులను వదిలేసి నిరంతరం ప్రజాసేవలో అనేక రకాల సేవా కార్యక్రమాలు మరియు ఉద్యమాలు చేస్తూ సమాజానికి చేదోడువాదోడుగా ప్రజలకు ఆపద వస్తే సమస్య పరిష్కారానికి క్షణాల్లో నేనున్నానంటూ ముందుకు వచ్చే యువ నాయకుడు మన

### ఎంపీ ఇండిపండెంట్ అభ్యర్థి సోయం కన్నా రాజు

ఆదివాసి నిరుపేద కుటుంబంలో జన్మించిన సోయం కన్నా రాజు ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు, ఎన్నో సామాజిక కార్యక్రమంలో ప్రజా సేవలో పాల్గొన్న నన్ను ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు, సోయం కన్నా రాజు పూర్తి బయోడేటా తను చేసిన ప్రజా సేవలు కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి, అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారి కుటుంబ వివరాలు ఇలా ఉన్నాయి, సోయం కన్నా రాజు తండ్రి సత్యం తల్లి వీరమ్మ, వీరికి ముగ్గురు పిల్లలు అక్క పద్మ ,తమ్ముడు శంకర్ గలరు, ఇతని ఊరు గంగదేవి గుప్ప గ్రామం పాల్వంచ మండలం కి సంబంధించిన నిరుపేద ఆది వాసి కుటుంబంలో జన్మించిన కన్నా రాజు చిన్నతనంలోనే సేవా భారతి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా బూర్గంపాడు హా స్టల్లో జాయిన్ ఒకటి నుంచి 2 వ తరగతి వరకు గంగాదేవి గు ప్ప స్వగ్రామంలో చదివి మూడ వ నుండి 5 వ తరగతి వరకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠ శాలలో చదువుకోవడం జరిగిన ది,ఆరో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ బూర్గంపహాడ్ లో పూర్తి చేశారు,8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ హై స్కూల్ లో బూర్గం పాడు లో పూర్తి చేశారు, చదువు మీద ఉన్న శ్రద్ధ తో సేవా భరతి స్వచ్ఛంద సేవ సంస్థ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడం కోసం కృష్ణాజిల్లా నూజివీడు దగ్గరలో ఉన్నటువంటి విస్సన్నపేటలో ఎంపీసీలో ఇంటర్మీడియట్ పూ ర్తి చేశారు,ఉన్నతమైన చదువు లు చదవాలని భావించి దాత ల యొక్క సహాయ సహకారా ల ద్వారా సంస్థ యొక్క అండ దండలతో ఎంసెట్ ద్వారా ఇం జనీరింగ్ కోర్స్ చేయడానికి విజ యవాడలో ఉన్నటువంటి కోనే రు లక్ష్మయ్య ఇంజనీరింగ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నాలుగు సంవత్స రాల పాటు ఇంజనీరింగ్ పూర్తి చేసి తరువాత చెన్నైలోని సా ఫ్ట్వేర్ కంపెనీలో ఆరు నెలల పా టు పనిచేసే కొన్ని అనివార్య కారణాల వలన అక్కడ నుండి తిరిగి కాకినాడ జవహర్లాల్ నె హ్రూ టెక్నాలజికల్ యూనివ ర్సిటీలో ఎంటెక్ చేయడానికి అడ్మిషన్ రావడంతో ఎంటెక్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంప్యూ టర్ సైన్స్ డిపార్ట్మెంట్లో రెండు సంవత్సరాల పాటు పోస్ట్ గ్రా డ్యుయేషన్ పూర్తి చేశారు,అదే యూనివర్సిటీలో ఎంటెక్ పూర్త యిన తర్వాత కొంతకాలం లెక్చ రర్ గా పనిచేయడం జరిగినది, యూనివర్సిటీ యొక్క డైరెక్టర్లు ప్రొఫెసర్లు మరియు సేవా భా రతి యొక్క సహాయ సహకా రాల ద్వారా ఒకవైపు చదు వుకుంటూనే మరోవైపు తను వచ్చినటువంటి పరిస్థితులు మరియ ఇతర విద్యార్థులకు కలగకూడదని వారి యొక్క బాగు కోసం వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి వివిధ రకాల సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి నిరంతరం ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటూ తన విద్యను తన వృత్తిని కొనసాగిస్తూ తిరిగి విజయ వాడ కేంద్రంగా వివిధ ఇంజనీ రింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం చిన్ననాటి నుంచే సేవా భారతి సంస్థ ద్వారా క్రమశిక్షణ వ్యక్తి త్వ వికాసం సామాజిక స్పృహ వంటి అంశాలలో శిక్షణ పొంది నటువంటి కారణంగా నిరంత రం ప్రజాక్షేత్రంలో సేవా రంగాల లో పనిచేస్తూ అనేక రకాల కార్యక్రమాలలో సంస్థకు చేదో డు వాదోడుగా ఉంటూ తన యొక్క జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నారు,తన యొక్క ఉన్నతకి సహకరించిన సంస్థకు సమాజా నికి రుణం తీర్చుకునే విధంగా గత పది సంవత్సరాలుగా జాతి కోసం జాతి అస్తిత్వం కోసం జా తి ప్రయోజనాల కోసం అనే ని నాదంతో పేద బడుగు బలహీ న వ ం ా ్గ ల క ష్ట న ు ఖా ల లో ఎ ా ల ు పంచుకుంటూ వారి యొక్క అభివృద్ధికి వివిధ మార్గాలలో ప్ర త్య క్షం గా న పరోక్షంగానూ అనేక రకాల




పోరాటాల ద్వారా నిరంతరం జాతిని చైతన్య పరు స్తూ సమాజానికి అతిపిన్న వ యసులోనే మార్గ నిర్దేశకులుగా ఉన్నారు,పోడు భూముల కోసం తెలంగాణ రాష్ట్రంలో వివిధ సంఘాల సమన్వయంతో బలమైన పోరాటాలు చేసి న్యా యబద్ధంగా ఆదివాసులకు చెందాల్సినటువంటి భూము లపై కూడా అనేక రకాల న్యా య సలహాల ద్వారా ప్రజలకు మేలుకొలిపే విధంగా ఎన్నో పోరాటాలు చేశారు, గ్రామ గ్రామాన పేసా గ్రామసభల ద్వారా చట్టాలను సరళమైన భాషలో ప్రజలకు చేరవేసే విధం గా ఆదివాసీల సమన్వయంతో అనేక రకాల కార్యక్రమాలు ని ర్వహించడం జరిగినది, కరోనా సమయంలో అనేక రకాల సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్యక్షం గాను భద్రాద్రి కేంద్రంగా అనేక రకాల కార్యక్రమాలు వివిధ స్వ చ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించడం జరిగినది జాతి అస్తిత్వా పోరాటాలలో భాగం గా సాంస్కృతి సాంప్రదాయా లను రక్షించడం కోసం ఇల వేల్పులను రక్షించడం కోసం సమ్మక్క సారలమ్మ దీక్షల ద్వారా నిరంతరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం అనేక రకాల కార్యక్రమాలు జాతీయస్థాయి లో నిర్వహించడం లో ముఖ్య భూమిక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గఢ్ ఒరిస్సా మధ్యప్రదేశ్ ఝార?ండ్ రాష్ట్రాలలో ఆదివాసుల యొక్క ఐక్యత మరియు సంస్కృతి సాంప్రదాయాల కోసం అంతర్రాష్ట్ర సుమారు 22 రాష్ట్రాల ప్రతినిధులతో భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ సమన్వయ మంత్స్ భారత్ కార్యక్రమం నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారు,సుమారు వివిధ జిల్లాలలోని కొమరం భీం పోరాటయోధుడు యొక్క విగ్ర హాలు నెలకొల్పడంలో ప్రధాన భూమిక పోషించడం జరిగినది. 75 సంవత్సరాల స్వతంత్ర భా రత అవనిలో మొట్ట మొదట సారిగా భద్రాద్రి కేంద్రంగా మహి ళల యొక్క సాధికారిక కోసం రాణి దుర్గావతి విగ్రహాన్ని ఆవి ష్కరణ చేయడంలో ప్రధాన భూమిక పోషించారు. గోదావరి వరద బాధితుల సహాయార్థం విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలలో ఉన్నటువంటి వివిధ రకాల సాఫ్ట్వేర్ కంపె నీల ప్రతినిధులతో మిత్రులతో మాట్లాడి అదే విధంగా తోటి ఇంజనీర్ల తోటి మాట్లాడి ఆదివాసీ సంఘాల సమన్వయంతో ఆధార్ సొసైటీ మరియు ఆదివాసి ఉద్యోగస్తుల సంక్షేమ మరియు సంస్కృతిక సంఘం తులం దెబ్బ ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆదివాసి కొండ రెడ్ల సేవా సంఘం ఆదివాసి ఉపాధ్యాయ సంఘం ఆదివాసీ నిరుద్యోగజాక్ ఆదివాసి మహిళా చైతన్య శక్తి ఆదివాసి స్టూడెంట్స్ ఫోరమ్ సంఘాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ రకాల సేవా కార్య క్రమాలు గోదావరి వరద ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతాలలో స్వచ్ఛందంగా నిర్వ హించడం జరిగినది. ఈ సేవా కార్యక్రమాలలో సుమారు కొమరం భీమ్ యూత్ ఫర్ కమ్యూనిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి 200 మంది వాలంటీర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గత పది సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ చత్తీస్గడ్ ఒరిస్సా జార?ండ్ గుజరాత్ లాంటి ఆదివాసీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కూడా ఆది వాసీ ప్రతినిధులతో కలిసి అనే క రకాల కార్యక్రమాలలో చేదో డు వాదోడుగా ఉంటూ ఆదివా సి సమన్వయం కోసం జాతీయ ఆదివాసి సంఘాల సమన్వయ కర్తగా అనేక రకాల బాధ్యతలు నిర్వహిస్తూ చిన్న వయసులోనే అందరి ఆదరాభిమానాలు పొం దుతూ సమాజం కోసం తన దైన శైలిలో ముందుకు దూసు కుపోతున్నటువంటి యువ నాయకుడు సోయం కన్నా రాజు,తినడానికి తిండి లేని ఉండడానికి ఇల్లు లేనటువంటి కుటుంబ పరిస్థితుల్లో ఉన్నటు వంటి నాకు ఆనాడు సేవా భార తి ద్వారా చదువుకోవడానికి అవకాశం వచ్చిందని అవకాశా న్ని సద్వినియోగం చేసుకొని అంచే లంచలుగా ముందుకు వెళుతూ దేశం మొత్తంలో అనేక రకాల కార్యక్రమాలు చేస్తూ ఒకవైపు చదువుకుం టూనే మరోవైపు సామాజిక కార్యక్రమాలలో ముందుండి పేద బడుగు వర్గాల కోసం హై స్కూల్ స్థాయి నుంచి కార్య క్రమాల నిర్వహణలో చురు కుగా ముందు ఉన్నారు,

భద్రాచలం కేంద్రంగా అనేక రకాల కార్యక్రమాల నిర్వహణ లో భద్రాద్రి ఆదివాసి సమితి జాతీయ ఆదివాసి తలపతుల సంఘం ఆదివాసీ న్యాయవాదుల సంఘం ఆదివాసి సంక్షేమ పరిషత్ గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సంఘాల నాయకుల యొక్క సమన్వయంతో కూడా అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో చైతన్యం కలిగించడానికి అనేక రకాల సంఘాలు పోరాటం చేస్తూ ఉంటే వారితోపాటు కలిసి అనేక రకాల కార్యక్రమాలలో చేదోడు వాదోడుగా ఉండటం జరిగినది అని నవ యువ ఉద్యమ నాయకుడు సో యం గంగులు పోరాట యోధు డు యొక్క వారసుడు కొమరం భీమ్ బిర్సా ముండాల యొక్క పూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి హక్కుల ద్వారా చైతన్య వంత మైనటువంటి నేను నా సమా జం కోసం అంతఃకరణ శుద్ధితో సేవ చేస్తాను అని అన్నారు, రా బోవు ఈ పార్లమెంట్ ఎన్నికల లో మహబూబాబాద్ పార్లమెం ట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పో టీ చేసి ఆదివాసి సమాజానికి మరియు పేద బడుగు బల హీన వర్గాలకు భారత రాజ్యాం గం కల్పించినటువంటి హక్కు లను సక్రమంగా అమలయ్యే విధంగా ప్రజలకు కావలసినటు వంటి మౌలిక అవసరాలైన టువంటి విద్యా వైద్యం ఉపాధి లాంటి విషయాలలో తప్పనిస రిగా రాజీలేని పోరాటం చేస్తాన ని అతి నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి చేరి సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేసి సమాజం కోసం పది సంవ త్సరాలుగా అంతఃకరణ శు ద్ధి తో నిస్వార్ధంగా పనిచేస్తున్న నాకు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

# రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి

హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా



ప్రేక్షకుల్లో హైప్ నెక్ట్స్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్

కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.

# పుష్ప-2 అప్‌డేట్ ఛాన్స్

హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప2. క్రియేటీవ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన కారణంగా.. పార్ట్ 2పై రోజురోజుకి హైప్ నెక్స్ట్ లెవల్ కు చేరుకుంటోంది.అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా ఎక్కడ రాజీపడకుండా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షెరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా గురించి వినిపిస్తున్న చిన్న న్యూస్ అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా అలాంటి న్యూస్ ఒకటి అల్లు అర్జున్ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. చాలా కాలంగా పుష్ప 2 అప్డేట్స్ కోసం అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ, ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో చాలా డిజప్పాయింట్ అవుతున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ కోసం ఓ స్పెషల్ ట్రీట్ అరేంజ్ చేశారట పుష్ప2 మేకర్స్. అవును.. ఏప్రిల్ 8 అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఓ సాలిడ్ అప్డేట్ ఇవ్వాలని ప్లాన్ చేశారట. అయితే అది ఎలాంటి అప్డేట్ అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. సినిమా రిలీజ్ కు మరో నాలుగు నెలల టైం ఉంది కాబట్టి.. ఒక చిన్న టీజర్ లాంటిది రిలీజ్ చేసి సినిమాపై హైపు క్రియేట్ చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక



ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇక పుష్ప పార్ట్ 2 విషయానికి వస్తే.. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. మరి భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేయనుందో చూడాలి.

# కీడాకోలాలో ఎస్పీ పాట రీ క్రియేట్

**వివాదం సర్దుకుందన్న తరుణ్ భాస్కర్**




హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
తమ అనుమతి లేకుండా గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటను రీక్రియేట్ చేయడంపై ఆయన తనయుడు ఎస్పీ చరణ్.. 'కీడా కోలా' దర్శకుడు తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌పై న్యాయపరమైన చర్యలకు దిగినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ భాస్కర్ ఈ వివాదానికి వివరణ ఇచ్చారు.. 'కీడాకోలా'లో ఏఐ టెక్నాలజీ ద్వారా ఎస్పీ బాలు వాయిస్ వాడటంపై ఆయన కుమారుడు చరణ్ మీకు లీగల్ నోటీసులు పంపించారని వార్తలు వచ్చాయి. నిజమేనా?' అని విలేకరి ప్రశ్నించాడు. ఇద్దరి వైపు నుంచి కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది. మనకున్న గొప్ప కళాకారులను గౌరవిస్తూ ప్రేక్షకులను అలరించే విధంగా ఏదైనా వినూత్నంగా చేయాలని ప్రతి ఒక్కరూ తాపత్రయ పడుతుంటారు. అమర్యాద పరచాలనే ఉద్దేశం ఎవరికీ ఉండదు. అగ్ర నటీనటులతో వాణిజ్య చిత్రాలు చేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. అలాంటి మనస్తత్వం లేదు. ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాం. కృత్రిమ మేధకూ కొన్ని పరిమితులున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో చాలా ఉద్యోగాలు రిస్క్‌లో పడ్డాయి. రేపు ఏం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వాటిని గౌరవిస్తూ కొత్తగా ఏదైనా క్రియేట్ చేయాలి. ఈ క్రమంలోనే కమ్యూనికేషన్ గ్యాప్ తలెత్తి ఉండొచ్చు. కానీ.. ఇప్పుడంతా సర్దుకుంది. సమస్యను పరిష్కరించాం అని తరుణ్ భాస్కర్ బదులిచ్చారు. చైతన్యరావు, రాగ్ మయూర్, బ్రహ్మానందం, జీవన్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా దర్శకుడు తరుణ్ భాస్కర్ 'కీడా కోలా' తెరకెక్కించారు. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రంలోని ఓ సన్నివేశంలో ఏ.ఐ. సాయంతో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాత్రాన్ని రీక్రియేట్ చేశారు. దీనిపై ఎస్పీ చరణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యుల నుంచి అనుమతి తీసుకోకుండా ఇలా చేయడం నేరమని, తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌కు లీగల్ నోటీసులు పంపించినట్లు కొన్ని రోజుల క్రితం కథనాలు వెలువడ్డాయి.



# యువ గాయని హారికా నారాయణ్ వివాహం

**ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఏడడుగుల బంధం**

హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
యువ గాయని హారికా నారాయణ్ వివాహం ఘనంగా జరిగింది. తన ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఆమె ఏడడుగులు వేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ పెళ్లి వేడుకలో సంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ, కోటితో పాటు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు తారలు సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రముఖ సంగీత విధ్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ బంధువే హారికా నారాయణ్. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి జర్మనీ వెళ్లాలని కలలు కన్న ఆమె అనుకోనివిధంగా సింగర్ అయ్యారు. తన గానంతో యువతను ఉర్రుతలూగించారు. 'ఆచార్య'లోని 'లాహే లాహే', 'సర్కారు వారి పాట' టైటిల్ ట్రాక్ ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి. నిశ్చితార్థం అనంతరం పృథ్వీనాథ్‌ను పరిచయం చేస్తూ ఇటీవల ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'అందమైన స్నేహం.. ప్రేమ.. ఏడేళ్ల ప్రయాణమిది. నీతో బంధాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అని ఆమె రాసుకొచ్చారు.

# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్



హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపథ్యంలోనే తన నెక్ట్స్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్ట్స్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన

ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ప్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.

# వివాహబంధంలోకి మీతా రఘునాథ్


హైదరాబాద్,మార్చి18( (అక్షరంన్యూస్)
చిత్రపరిశ్రమలో ఈ ఏడాది పెళ్లి బాజాలు కాస్త ఎక్కువగానే వినిపిస్తున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్, నటాషా దోషి, కృతికర్భందా వంటి కథానాయికలు ఇటీవల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టగా.. తాజాగా ఆ జాబితాలోకి మరో యువ నటి చేరింది. 'గుడ్‌నైట్' తో విజయాన్ని అందుకున్న కోలీవుడ్ భామ మీతా రఘునాథ్. రొమాంటిక్ కామెడీగా రూపొందించిన ఈ చిత్రంలో ఆమె నటనకు సినీ ప్రియులు మనసు పారేసుకున్నారు. ఆమె వివాహబంధంలోకి అడుగుపెట్టారు. జీవిత భాగస్వామితో కలిసి దిగిన ఫొటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'నా హృదయం' అని రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తన భర్త పేరేంటి? వివాహం ఎప్పుడు జరిగింది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. మీతా సొంతూరు ఊటీలో కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం జరిగినట్లు సమాచారం. మరోవైపు, 'గుడ్‌నైట్' చిత్రానికి గాను ఉత్తమ నటిగా ఆమె జె.ఎఫ్.డబ్ల్యూ మూవీ అవార్డును సొంతం చేసుకున్నారు.

# రష్యా అధ్యక్షుడుగా పుతిన్

- మరోమారు ఘన విజయం
- మరో ఆరేళ్లపాటు అధ్యక్షభవనంలో పుతిన్
- అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగిన చరిత్ర

మాస్కో,మార్చి18 అక్షరం న్యూస్

రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరోమారు పగ్గాలు చేపట్టనున్నారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. మార్చి 15న ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు జరిగి 17న ముగిశాయి. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే ప్రధాన ప్రత్యర్థి అయిన నావల్నీ ఎన్నికలకు ముందే చనిపోవడంతో ఆయనకు అసలు పోటీయే లేకుండా పోయింది.మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు దాదాపు 88శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తోంది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. అసమ్మతి గళాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ 24 ఏళ్ల పాలనను మరో ఆరేళ్లు కొనసాగింపజేసుకోవాలని పుతిన్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. చివరిరోజు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, పుతిన్ విధానాలను వ్యతిరేకిస్తున్నవారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి సంఘీభావం ప్రకటించాలని దివంగత విపక్ష నేత నావల్నీ మద్దతుదారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యకాండ చోటుచేసుకుంది. కొన్నిచోట్ల బ్యాలెట్ పెట్టెల్లోకి ఇంకు, ఆకుపచ్చ రంగు యాంటీసెప్టిక్ ద్రావణాలను పోసేశారు. 16 నగరాల్లో 65 మంది నేతలు అరెస్టయ్యారు. బలమైన ప్రత్యర్థులు గానీ, బహిరంగంగా విమర్శించేవారు గానీ లేని కఠినమైన వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. చివరిరోజు ఓటర్ల వెల్లువకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను నావల్నీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. బెర్లిన్, పారిస్, మిలన్ తదితర నగరాల్లో ఉన్న రష్యా దౌత్య కార్యాలయాల్లో పెద్దఎత్తున ఓటర్ల సందడి కనిపించింది. మరోవైపు- ఉక్రెయిన్ నుంచి రష్యాపైకి డ్రోన్లు వెల్లువెత్తాయి.ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోకే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈనేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగారు. పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు. న్యాయశాస్త్రం పూర్తిచేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధాన మంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 ఏళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు 2004లో రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజాగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు. ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 ఏళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29ఏళు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 ఏళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.



## నగదుతో వెళితే రుజువులు ఉండాల్సిందే

- 50వేలకు మించితే ఆధారాలు చూపాల్సిందే
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచన

హైదరాబాద్,మార్చి18(అక్షరం న్యూస్

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకెళ్లకూడదని తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఒకవేళ అంతకుమించి నగదు వాళ్లు తీసుకెళ్తున్నట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఇతర పత్రాలు వెంట తీసుకెళ్లాలని చెప్పారు. ఫిర్యాదుల కోసం సీ విజిల్ యాప్ ఉంది. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వెబ్ ద్వారా, కాల్ సెంటర్ 1950కి కాల్ చేసి ఫిర్యా చేయవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాలో కంయిట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం మినహాయింపులతో ఇంటి నుంచి ఓటు వేయనున్న వారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ తరువాత మూడు, నాలుగు రోజులకు మొదలుపెడతామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర సీఈవో వికాస్ రాజ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు. అత్యవసర సర్వీసులు అనే విభాగాలకు చెందిన ఉద్యోగులు ఈసీ నిర్ణయించి నట్లుగా పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) వద్ద ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ గతంలో తరహాలోనే చంచల్ గూడలో చేస్తారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 2.09 లక్షల మంది పోస్టల్, హోమ్ ఓటింగ్ జరిగిందని వికాస్ రాజ్ తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్, డీవో, పోలీస్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈఆర్వో, ఏఈఆర్వో, ఈవీఎం మోడల్ ఆఫీసర్లకు సాఫ్ట్ వేర్ వాళ్లతో ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని.. 57000 బీయూలు, 44,500 కంట్రోల్ యూనిట్, 48 వేల వీవీ ప్యాట్ మేషీన్ల అవసరం కాగా, తమ వద్ద అన్ని ఉన్నట్లు వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు ఉప ఎన్నిక ఉందని, దానికి కావాల్సిన బీయూలు, వీవీప్యాట్, సీయూలు 500 చొప్పున సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## తనిఖీల్లో 5లక్షల నగదు పట్టివేత

కుమ్రంభీం ఆసిఫాబాద్,మార్చి18(అక్షరం న్యూస్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మద్యం, నగదు సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాగా, సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండంలోని హుడికిలి చెక్ పోస్ట్ వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 5లక్షల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సదరు వ్యక్తి డబ్బా గ్రామం నుంచి చంద్రాపూర్‌కు బొలేరో వాహనంలో నగదు తీసుకెళ్తుండగా పోలీసులు తనిఖీల్లో నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ధీకొండ రమేష్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైనా నగదు, నగలు తదితర వస్తువులు తీసుకెళ్లేటప్పుడు తమ వెంట సరైన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు.

## తెలంగాణను వదిలి వెళ్లడం బాధగానే ఉంది

**చెన్నైకి బయలుదేరుతా తమిళిసై వ్యాఖ్యలు**

హైదరాబాద్,మార్చి18అక్షరం న్యూస్

: తెలంగాణను వదిలి వెళ్లడం కొంత బాధగానే ఉన్నా..ప్రజాసేవ కోసం వెళ్లక తప్పడం లేదని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర్ రాజన్ వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనామాపై తమిళిసై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిపై పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

## గొర్రెల మందలో ఒకడిని కాలేను పొగుడుతూనే బెదరిస్తున్న రేవంత్

**బిఎస్పీని వీడి బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ**

హైదరాబాద్,మార్చి18(అక్షరం న్యూస్

గేట్లు తెరిస్తే వచ్చే గొర్రెల మందలో తాను ఒకరిని కాలేనని చెబుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటు సమాధానం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక వైపు పొగుడుతూనే మరో వైపు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తనను సుతిమెత్తగా పొగుడుతూనే అదేస్థాయిలో వార్నింగ్ ఇస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవికి ఆహ్వానం పలికినట్లు, తాను ఆ పదవిని తిరస్కరించినట్లు చెబుతున్నారు. ఆ మాట వాస్తవమే. ప్రజాక్షేత్రంలోనే ఉండాలనుకున్నాను. కాబట్టి రేవంత్ ఆఫర్‌ను తిరస్కరించాను. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌లోకి వెళ్తే తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలంటూ మరోవైపు బెదిరిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లేదా.. ఏ వేదిక మీద పని చేయాలి. ఎక్కడ పని చేయాలనే స్వేచ్ఛ తెలంగాణ ప్రజలకు లేదా.. అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. గేట్లు తెరిస్తే చాలా మంది పిరికిపందలు, స్వార్థపరులు, అసమర్థులు వస్తున్నారు. గొర్రెల మందలాగా వస్తున్నారు. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకరు కాలేరు. ప్రవీణ్ నిజమైన, నిఖార్సుగా, నిజాయితీగా పని చేసే వ్యక్తి. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకడు కాలేదని రేవంత్ రెడ్డి అక్కసుతో మాట్లాడుతున్నారని ఆర్ఎస్పీ మండిపడ్డారు.రేవంత్ రెడ్డి బెదిరించడం మానుకోవాలని అన్నారు. ఎంత ప్యాకేజీ తీసుకున్నావు అని సోషల్ మీడియాలో అంటున్నారు. ప్యాకేజీలకు ఆశపడితే అధికార పార్టలోనే చేరేవాడిని. ఒక యజ్ఞం కోసం బీఆర్ఎస్‌లో చేరాను. తెలంగాణ అభివృద్ధి కోసం వచ్చాను. తన ఆస్తులను రక్షించుకోవడానికి భయంతో పారిపోయిన పిరికిపందను కాను. ఉద్యోగాన్ని వదులుకోని రాజకీయ రంగంలోకి వచ్చాను. కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో పదేండ్లలో పది లక్షల మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాను. పైసలు అవసరం లేదు.. ప్రజా సేవ కోసమే వచ్చాను. రేవంత్ రెడ్డి దయచేసి బెదిరించడం మానుకోవాలి. తన లోపల కూడా నడిగడ్డ గాలే ఉంది. వార్నింగ్‌లు ఇచ్చి హోదాను తగ్గించుకోకండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సూచించారు.

## పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ యూత్ ఐకాన్ దివాకర్ రెడ్డి....



హైదరాబాద్,మార్చి18(అక్షరం న్యూస్

స్వతంత్ర సమర యోధుడు స్వర్గీయ డి ఎ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి మనవడు బీఆర్ఎస్ యువనేత దివాకర్ రెడ్డి తెలంగాణలోని పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాత గారి వర్ధంతి సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అలాగే ఈ అన్నదాన కార్యక్రమం అనేది తను చేసే సేవలో చిన్న భాగమేనని దివాకర్ రెడ్డి తెలిపారు. తాతగారి పేరు మీద నేను చేసే సేవా కార్యక్రమాలు తెలంగాణలోనే కాక మా తాతగారి స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేట మరియు మన్యంలో జిల్లా సాలూరు లో కూడా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనూహ్య నిర్ణయం

- షర్మిలను కడప ఎంపి బరిలో దించే యోచన
- పార్టీ ఆదేశాలను అనుసరిస్తానన్న షర్మిల

అమరావతి,మార్చి18(అక్షరం న్యూస్

కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పోటీ చేయనున్నారు. కడప నుంచి పోటీ చేయాలని ఆమెపై కాంగ్రెస్ అధిష్టానం ఒత్తిడి తెచ్చింది. హస్తం పెద్దల ఆదేశాల మేరకు ఆమె కడప ఎంపీగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేయనున్నారు. అటు, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెచ్చేలా షర్మిలతో పాటు ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఇటీవల

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విశాఖలో 'న్యాయ సాధన సభ' పేరిట నిర్వహించిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ ప్రజలు షర్మిలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కాగా, త్వరలోనే తొలి జాబితా విడుదల చేయనున్న నేపథ్యంలో ప్రచారం మరింత ముమ్మరం చేసేలా షర్మిల నేతలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. కాగా, పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'ప్రజాగళం' సభపై షర్మిల ట్విట్టర్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అటు చంద్రబాబును, ఇటు జగన్ ను 2 పంజరాల్లో పెట్టుకుని ఆడిస్తోన్న రింగ్ మాస్టర్ బీజేపీ అంటూ మండిపడ్డారు. పదేళ్ల రాష్ట్ర వినాశనంలో ముఖ్య పాత్ర పోషించిన పార్టీ బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం అంటూ ఆమె నిప్పులు చెరిగారు. 'కాంగ్రెస్, వైసీపీ ఒకటే అని ప్రధాని మోదీ కూతలా? ఐదేళ్లుగా జగన్ తో అంటకాగిందెవరు. వైసీపీ నేతల అరాచకాలను అడ్డుకోకుండా, ఎదురు వారికి అడ్డగోలు సహాయ సహకారాలు అందించింది బీజేపీ. ఇంకా నాశనం చేసుకోండి, ఇంకా అప్పుతెచ్చుకోండి అంటూ తెరచాటు స్నేహం నడిపింది ఎవరో, దత్తపుత్రుడు అన్నది ఎవరినో.' అంటూ సెటైర్లు వేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు సిగ్గువిడిచి సపోర్ట్ చేసింది జగన్ రెడ్డి సర్కారు అని షర్మిల ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మిత్రులు అదానీ, అంబానీలకు రాష్ట్రంలో ఆస్తులు కట్టపెట్టి, వారికీ రాజ్యసభ సీట్లు ఇచ్చింది జగన్ సర్కారు అని ఆరోపించారు. ఇది వీరి స్నేహం, విడదీయరాని బంధం అంటూ జగన్ పై సెటైర్లు వేశారు. 'హామీలు ఇచ్చింది కాంగ్రెస్, వాటిని తుంగలో తొక్కింది బీజేపీ, టీడీపీ, వైసీపీ. ఇప్పుడు ఆ అసమర్థత, మోసాలను కప్పిపెట్టాలని కాంగ్రెస్ మీద పసలేని దాడులు చేస్తున్నారు. అంటే కాంగ్రెస్‌కు మీరు భయపడుతున్నారా.?' అని బీజేపీని వైఎస్ షర్మిల నిలదీశారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/గంగారం/మార్చి 18 (అక్షరం న్యూస్) గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో నేతకానీ కాలనీ చెందిన జనగాం నారాయణ వయస్సు 55 అనారోగ్యం తో సోమవారం ఉదయం 10 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబంలో విషాదచేయాల అలుముకున్నాయి

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ జిల్లా /సంగెం /మార్చి 18/అక్షరం న్యూస్:** సంగెం మండలం నర్సనగర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్.నాయకులు ఉండీల వేణు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది.సోమవారం రోజు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేణు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరామర్శించిన వారిలో ఎంపిపి కందగట్ల కలావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,సర్పంచులు చత్రు నాయక్,బాబు నాయకులు ఉండీల రాజు తదితులున్నారు.

## జన ప్రసాద్‌ను సన్మానించిన రెండు రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి



**జ్యోతి నగర్ మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్గా నియమితులైన జనక్ ప్రసాద్ ను ఆయన నివాసంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి ఘనంగా సత్కరించారు. పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులకు మంచి వేతన జీవో వచ్చేలా కృషి చేయాలని కోరారు. సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులకు సరైన వేతనాలు లేక చాలీచాలని జీతాలతో సతమతమవుతూ బ్రతుకులు భారంగా గడుపుతున్నారని ఆయన తెలిపారు వెంటనే కొత్త వేతన జీవ విడుదల చేసి గెజిట్ ప్రచురించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసాల తిరుపతి తో పాటు సలీం, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం



**సూర్యాపేట/ నేరేడుచర్ల/మార్చి 18(అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండలం, నరసయ్య గూడెం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సోమవారం అంగన్వాడి టీచర్ ఎన్. విజయ అవగాహన కలిగించారు. ఈ నెల 09 నుంచి 23 వరకు పోషణపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు, పప్పులు, పండ్ల కూరగాయలు,వేరు వేరుగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిలో ఆకు కూరలు, పండ్ల మొక్కలు పెంచుకోవాలన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ఈ సమాధానం, ఆశా వర్కర్ యు. రమణ,గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బందోబస్తు మధ్య కొత్తగూడలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు రెండు






**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 18(అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం కొత్త గూడ రెండు మండలాల్లో విద్యార్థులు 353 గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల 180 గాంధీనగర్ గురుకుల పాఠశాలలో 173 మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని 12 పాఠశాలల నుండి 178 బాలికలు. బాలురు 76 గంగారం మండలంలో ని మూడు పాఠశాలల నుండి బాలికలు 76 బాలురు 23 పదో తరగతి పరీక్షకు హాజరవుతున్నారు ఈరోజు జరిగిన పరీక్షల్లో ఒక విద్యార్థి ఆబ్సెంట్ అయినట్టు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఎస్సై దిలీప్ కొత్తగూడలో రెండు సెంటర్లలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

# సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
- సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు
- లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -18 అక్షరం న్యూస్:** భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం లోక్ సభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి జిల్లాలో లోక్ సభ సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 7 లక్షల 15 వేల 735 మంది ఓటర్లు, 628 మంది సర్వీస్ ఓటర్లు, 53 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 1850 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 15 లక్షల 92 వేల 996 మంది ఓటర్లు 1395 మంది సర్వీస్ ఓటర్లు, 102 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర 2291 బ్యాలెట్, 1243 కంట్రోల్ యూనిట్లు, 1264 వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. కులం, మతం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు.

రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20 సర్వేలెన్స్ బృందాలను, 21 ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 14 వీడియో సర్వేలెన్సు బృందాలను, 8 వీడియో వ్యూయింగ్ బృందాలు, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల పాటు కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన వెంటనే గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తూ.. తిరిగిరాని లోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా మార్చి 18 అక్షరం న్యూస్:** కుమారునితో కలిసి తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృత్యువాత పడ్డాడు. కుమారుడు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శివా సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి లక్ష్మయ్య అనే రైతు దుర్మరణం చెందారు. గ్రామస్తుల కథనం పకారం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దొమ్మటి లక్ష్మయ్య తన కుమారుడు తిరుపతి తో కలిసి సుల్తానాబాద్ మండలం పెరికపల్లి గ్రామంలో జరిగిన తమ బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. కార్యక్రమం ముగించుకొని ద్విచక్ర వాహనంపై తన కొడుకు తిరుపతి తో కలిసి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంబంధించింది.

బైక్ పై వెనుక కూర్చొని ఉన్న లక్ష్మయ్య గతంలో కాళ్లు విరిగినందున చేతి కర్ర పట్టుకుని ఉన్నాడు. ఓదెల వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం కర్రను తాకడంతో లక్ష్మయ్య బైక్ పై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. బైక్ కొంత దూరం వెళ్లి కింద పడిపోవడంతో నడుపుతున్న తిరుపతికి కూడా స్వల్ప గాయాలయ్యాయి.

ఓదెలకు చెందిన కొంతమంది టాటా ఏసీ వాహనంలో టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో జరిగిన శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరగడం విశేషం. టాటా ఏసీ డ్రైవర్ వెంటనే అందులో ఉన్న ప్రయాణికులు నింపి క్షతగాత్రుడు లక్ష్మయ్యను వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బలమైన గాయాలు కావడంతో లక్ష్మయ్య మృతి చెందాడు.

ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్టు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

# భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలన్న దిశగా అడుగులుం



- వరంగల్ జిల్లా అధ్యక్షులు ఘంటా రవికుమార్

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చి 18 అక్షరం న్యూస్:** భాజపా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

సూచనల మేరకు ప్రతి బూతులో 10మందిని పార్టీలో చేర్చాలనే కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణం రెండో డివిజన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నలభై కుటుంబాలు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిబిజెపి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా లిరాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశం కాదు, అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకునే స్థాయికి ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి మోడీ సర్కార్ అందిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధితులు చేపట్టిన తర్వాత మతసామరస్యం పెరిగిందన్నారు. మోడీ పాలన తీరుతో విదేశాల్లో గుర్తింపు వచ్చిందని, ఈ దేశంలో కొంతమంది రాజకీయ నాయకులు వాళ్ల ప్రాబల్యం తగ్గిపోయి బిజెపిపై , ప్రధానమంత్రి పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు, అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ని తన కుటుంబ సభ్యులుగా ప్రజలు భావిస్తున్నారని గుర్తు చేశారు. రాజకీయ ప్రత్యర్థులు దేశానికి ఉపయోగపడే విషయాలపై చర్చించే సత్తా లేక భారతదేశ ఖ్యాతిని అపఖ్యాతి పాలు చేసే విధంగా ప్రచార సాధనాలలో విదేశీ వేదికల మీద మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ లిసబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విస్వాస్ నినాదంతో నడుస్తుందని అన్నారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా ప్రపంచం ముందు నిలబెట్టేది భారతీయ జనతా పార్టీ మాత్రమే స్పష్టం చేశారు. కుటుంబ పాలకులు తమ మనుగడను కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతిదీ ప్రజలకు లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతో ప్రజలందరికీ కోటికి పైగా జన్ ధన్ ఖాతాలను తెరిపించిన ఘనత మోదీ ది అన్నారు, ఈరోజు ప్రతి పల్లెలో, పట్టణాల్లో సిమెంట్ రోడ్ల నుండి, స్ట్రీట్ లైట్స్ వరకు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే వేయించరని గుర్తు చేశారు, రైతులకు సబ్సిడీ కింద యూరియా, సాంకేతిక వ్యవసాయ పరికరాలను అందించారని అన్నారు. లిరామ మందిరం, ట్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370లి వంటివి చట్టాలను ధైర్యంగా అమలు పరిచిన ఘనత మోడీ ది అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రొఫెసర్ లిఅజ్మీర సీతారాం నాయక్ని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. కాబట్టి లికమలం గుర్తులి కు ఓటు వేసి మహబూబాబాద్ ఎంపీ సీటును భారీ మెజారిటీతో గెలిపించి ప్రధాని లినరేంద్ర మోదీ కి కనుక ఇవ్వాలని అన్నారు.

పార్టీలో చేరిన వారిలో బుర్ర చందర్ రావు, గాడుదుల కుమార్, గదేగొని శ్రీనివాస్, పైసా ప్రశాంత్, సలేంద్ర రాజు, జుర్రు పెద్దరాజు, ఏషబోయిన రాజేశ్, ఆకుల చందు, కళ్యాణ్, గదేగొని రాజు, ముసుగు కుమార్, జుర్రు కుమార్, ఎంకన్న, వీరన్న, చెరలు, సారయ్య,

# రమజాన్ మాసం సందర్భంగా ఉద్యోగులను గంట ముందు విరామం ఇవ్వాలి

- కార్పొరేట్ జిఎం పర్సనల్ కు మెమొరడం ఇచ్చిన మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.18/ అక్షరం న్యూస్:**కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు కార్పొరేట్ జి.యం పర్సనల్ ను సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జి.ఎం పర్సనల్ హనుమంతరావు ను కలిసి మెమోరాండం అందించారు. ఈసందర్భంగా రజాక్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉద్యోగుల కు డ్యూటీ సమయానికి ఒక గంట ముందు ఉపవాసం విరమణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కావున మన సింగరేణి సంస్థలో కూడా రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి రజాక్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ హుస్సేన్, ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, నఖ్వి, సవీర్, అధర్ యాకుబుద్దీన్, ఖాజా పాషా, హనీఫ్, జానీ పాషా, రియాజ్, అజ్జుపాషా, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులని ఆశీర్వదించిన తక్కలపెల్లి



**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/మార్చి 18 అక్షరం న్యూస్:** మండలంలోని మంగలవారిపేట గ్రామంలో కొమిటిపెల్లి తండాలో కీ 'శే గుగులోత్ చంద్రు కుమారుడు సతీష్ రాజేశ్వరి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి చెన్నారవుపేటకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, చెన్నారవుపేట మండల్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ ఖానాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షం రెడ్డి యువజనకాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,సీనియర్ నాయకులు గుగులోత్ రాజు ,మూడు దేవేందర్,రవి,పుల్యా నాయక్ భావ్ సింగ్, నర్సింహా, రమేష్ గ్యాని, సొందు, రవి,స్వామి, సురేష్,నరేష్ రవికుమార్, ప్రజాప్రతినిధులు మండల్ నాయకులుసీనియర్ నాయకులు యూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్.**
**- 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం**




**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -18 అక్షరం న్యూస్:** మైనారిటీ గురుకులాల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల కొరకు మార్చి 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ -- 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ - 9603313883, రామగుండం బాలుర స్కూల్%--%7331170845, రామగుండం బాలుర కాలేజీ - 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ -7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 8096286629 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 18:** మండలంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 149 మంది విద్యార్థులు, నిడిగొండ పరీక్ష కేంద్రంలో 146 మంది, వెల్ది మోడల్ స్కూల్లో 180 మంది విద్యార్థులతో కలిపి మండలంలో 475 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానుండగా, వంద శాతం మంది (475) విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారని మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేటట్లు జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ ను విజయవంతంగా అమలు చేశారు

## ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**- బీసీ గురుకుల విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారి గౌతం కుమార్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 18 అక్షరం న్యూస్:** మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించే ఆర్.జే.సి.- సెట్, బి.సి., ఎస్సీ, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆర్.డి.సి.- సెట్ కు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బీసీ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి కరీం నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సులలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు నిర్వహించే ఆర్.జే.సి సెట్-2024 కొరకు అర్హులైన 10 వ తరగతి ( ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న) విద్యార్థుల నుండి , అదే విధంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్.డి.సి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన (2023-24 రెగ్యులర్ ) విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకుల జూనియర్ కళాశాలలు, 13 బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వీటిలో ఎంపీసీ, బైపిసి , సిఇసి, ఎంఇసి, హెచ్ఇసి లతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. డిగ్రీ కోర్సులు , ఇతర వివరాలకు, దరఖాస్తు చేయడానికి %ఏఏఏ.ఎంజాగ్ఎఏతీవజర్.వశ్రీఖఅస్త్రుఖఖ.ప్రశీజ.ఖఅ% వెబ్ సైట్ ను సందర్శించాలని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు రెండు వందల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఏప్రిల్ 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహించ బడుతుందని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# రియల్ వ్యాపారికి అమ్ముడుపోయిన సర్వేయర్లు...





**- ప్రెస్మీట్లో కాంగ్రెస్ నాయకుల ఘాటు విమర్శ**

**మెదక్ బ్యూరో పెద్ద శంకరంపేట, మార్చి18( అక్షరం న్యూస్ ):** కొంతమంది రియల్ వ్యాపారులకు సర్వేయర్లు అమ్ముడుపోయి భూమాఫియాలకు ఫెవ రేట్ గా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కట్ట పెడుతున్నారని, మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెవెన్యూ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పెద్ద శంకరంపేట హైవే 161 పక్కనే ఉన్న హై స్కూల్ భవనాన్ని భూమాపియాలకు కట్టబెట్టి విధంగా సర్వేను తారుమారు చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ భూమి సర్వే నంబరు ఒకటిలో 19 ఎకరాల 28 గుంటల భూమి ఉండాల్సింది ఉండగా,, ఎకరా 28 గంటల భూమిని మాయం చేశారని, అతి భూమిని రియల్ వ్యాపారికి ఫేవరెట్ గా రికార్డులు సృష్టించారని కాంగ్రెస్ లీడర్లు తీర స్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుస్తామని వారు పేర్కొన్నారు. గతంలో హైవే 161 పక్కనే ఉన్న ప్రభుత్వ భూమికి నష్టపరిహారం కూడా చెల్లించి అదనపు భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. హై స్కూల్ భూమి నష్టపరచరంగా వచ్చిన మూడు కోట్ల రూపాయలతో అదరబ్బా భవనం కూడా నిర్మించడం జరిగింది అన్నారు. ఇప్పుడు కొంతమంది రియల్ వ్యాపారులు హై స్కూల్ భాను నిర్మించిన జాగా మాదేనంటూ తప్పుడు సర్వేలు చేస్తున్నారని... అధికారులకు లక్షల రూపాయలు లంచం ఇచ్చి పాత రికార్డులను మారుస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు మండల జిల్లా స్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరికలు జారీ చేశారు.

### ప్రభుత్వమే కాపాడుతాం... ఎవరికి అమ్ముడు పోలేదు

రికార్డు పరంగా న్యాయబద్ధంగా సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడుదాం కాపాడుదామని మెదక్ ఏడి సర్వే ఇన్చార్జి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాము అమ్ముడుపోయినట్టు వస్తున్న ఆరోపణలు వాస్తవం లేదని, ఎవరి వద్ద డబ్బులు తీసుకోవాల్సిన అవసరం కూడా లేదని శ్రీనివాస్ వివరణ ఇచ్చారు.

-మెదక్ ఏడి సర్వేయర్ ఇంచార్జి - శ్రీనివాస్

# పోలీస్ సిబ్బందికి వారం రోజులు పాటు గ్రేహౌండ్స్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు

**- శారీరిక, మానసికంగా బలంగా ఉండటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడతాయి**
**- జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/మార్చి.18/ అక్షరం న్యూస్:** జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొని శిక్షణ తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ శారీరిక దారుఢ్యం కోసం, మానసికంగా బలంగా ఉండటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు మరియు మెలకువలను మెరుగుపరచుకోవడానికి కూడా ఈ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్ పోస్టుల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ మరియు ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన వారిలో ఇండోర్ మరియు అవుట్ డోర్ తరగతులలో ప్రతిభ కనబరచిన వారికి రివార్ధులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీఓపై ఎంపీపీ దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జిలతో నిరసన



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్):** ఎంపీవో పై ఎంపీపీ దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మండల పరిషత్ ఉద్యోగులు ఈ సందర్భంగా సోమవారం ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఎంపీఓ భాస్కర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కోడేరులో ఎంపీఓ పై దాడి చేసి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీపీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న మమ్మల్ని ఏకపక్ష వాక్యాలతో దూషిస్తూ దాడులు చేయడం సరికాదని దీనికి మేమందరం తీవ్రంగా ఖండిస్తూ వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఓదెల మండల అధ్యక్షులు ముడికె మధు కిరణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అనేక అవస్థలు పడుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి వైపుకు తీసుకెళ్లే అధికారులను అభినందించేది పోయి చేయి చేసుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే ఎంపీపీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీఓ భాస్కర్ సూపర్డెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల సందీప్ జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రసాద్ మరియు పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టిపిసి సింగరేణి చక్కని సమన్వయంతో విజయాలు సాధిస్తున్నాయి...





**- ఎన్టిపిసి రామగుండం , తెలంగాణను సందర్శించిన భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి**



**జ్యోతి నగర్ మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 40 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ ఎన్ టి పి సి సమన్వయంతో విజయాలు సాధించడం అర్షనీయమని కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి విస్విత తేజ్ అన్నారు. సోమవారం ఆమె రామగుండం తెలంగాణ ఎన్టిపిసి ప్రాజెక్టులను సందర్శించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్ టి పి సి కి బొగ్గు మూలాధారమని ... ఎలాంటి కొరత లేకుండా బొగ్గు అందించడంలో అటు సింగరేణి రవాణా చేసుకోవడంలో ఎన్టిపిసి జోడు గుర్రాల పని చేస్తున్నాయని అన్నారు. ముందుగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కంట్రోల్ రూమ్లో, అక్కడ ఆమె ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్లు మరియు యువ . ఎగ్జిక్యూటివ్ ట్రైనీ లతో సంభాషించిన తర్వాత తెలంగాణ బాయిలర్ను సందర్శించింది. ఆమె 93 మీటర్ల ఎత్తు నుండి వివిధ వ్యవస్థల యొక్క ఏరియల్ వీక్షణను తీసుకుంది. అనంతరం ఆమె ట్రాక్హాపర్ను సందర్శించి, బొగ్గు నిర్వహణ అధికారులతో అన్లోడ్ సమస్యలపై చర్చించారు. ఎన్టిపిసి రిజర్వాయర్లోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ సందర్శించి రిజర్వాయర్లో సంచరించారు. అనంతరం ఎన్టీపీసీ, ఎస్సీసీఎల్ సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. విస్మితా తేజ్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు బొగ్గు లభ్యత, తరలింపు మరియు లాజిస్టిక్స్ యొక్క ప్రాధాన్యత వివరించారు అనంతరం ఆమె చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ముందుగా విఐపి గెస్ట్ హౌస్ వద్ద ఆమెకు సంస్థ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు పుష్పగుచ్చం అందించారు ఈ కార్యక్రమంలో ఎన్ వి కే శ్రీనివాస్, డైరెక్టర్ ఆపరేషన్స్ సింగరేణి ప్రదీప్త కుమార్ మిశ్రా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫైనాన్స్, కేదార్ రంజన్ పాండు, , జనరల్ మేనేజర్లు సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- శ్రీరామనవమి మహోత్సవంలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.18/ అక్షరం న్యూస్:** శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పక్కద్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు. భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు . మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు . మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఏఈలను నియమించాలని మిషన్ భగీరథ ఈఈ ని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లోనే భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధానం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచేల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఏర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు ధృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్ ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆయన భక్తులకు సూచించారు. హెరీటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. హెరీటల్లో రూములు ఖాళీలు, ఆక్రమణ పై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ , దేవస్థానం ఈవో రమాదేవి, డిఆర్ఓ రవిద్రనాథ్ ఆర్డిఓ మధు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలకు ఔషధాలూ కరువే..





- పశు వైద్యాన్ని పట్టించు కొండి..
- శిథిలావస్థకు చేరిన భవనాలు
- సిబ్బంది కొరతతో రైతుల ఇబ్బంది

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 18 :** అత్యవసర సేవల్లో ఒకటైన పశువైద్యంపై పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, పశు వైద్య విభాగానికి సంబం దించి జిల్లాలో ఎక్కడ చూసినా శిథిలావస్థకు చేరిన ఆస్పత్రి భవనాలే దర్శనమిస్తున్నాయి. గతంలో కళకళలాడిన పశువుల ఆస్పత్రులు నేడు సిబ్బంది కొరతతో వెలవెలబోతున్నాయి. సకాలంలో పశువులకు వైద్యమందక రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. పశు సంవర్ధక శాఖలో ఏర్పడ్డ ఖాళీలను గత పాలకులు భర్తీ చేయకపోవడం, ఆస్పత్రి భవన నిర్మాణాలు, సబ్సెంటర్ల భవనాలపై దృష్టి సారించకపోవడం వల్లే నేడు ఈ దుస్థితి దాపురించిందని రైతులు ఆరోపిస్తున్నారు.

కాగా, జిల్లాలో మొత్తం జిల్లా పశు వైద్యాధికారి తో పాటు, ఐదుగురు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, 23 మంది పశు వైద్యాధికారులు కు గాను 14 మంది మాత్రమే ఉన్నారు వీరు అధికారులు కాగా సిబ్బంది, వి ఎల్ ఓ (3), జేవివో (12), ఎల్ ఎస్ ఏ (4), వెటర్నరీ అసిస్టెంట్ (12) , ఆఫీస్ సబార్డినేట్ లు 40 మందికి గాను 28 మంది మాత్రమే కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో సేవలందిస్తున్నారు. రఘునాధపల్లి మండల కేంద్రంతో పాటు కిలాసాపురం, కోమల్ల తదితర ప్రాంతాల్లో ఉన్న ఆస్పత్రులతో నిడిగొండ కంచనపల్లి పాటు, పలు గ్రామాల్లో ఉన్న సబ్ సెంటర్ల భవనాలు శిథిలావస్థకు చేరాయి. అంతేకాకుండా ఆస్పత్రుల స్థాయికి అవసరమైన సిబ్బంది కొరత నిత్యం వేధిస్తోంది. మొత్తం మండలంలో ముగ్గురుపశువైద్యాధికారుల తో పాటు , ఒక జేవివో, ఒక ఎల్ ఎస్ ఏ, ఇద్దరు విఏలు, ఒక ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే సేవలందిస్తున్నారు. సీజనల్ వ్యాధులకు సంబం ధించి పశువులకు పంపిణీ చేసే టీకాల పంపిణీ సమయంలో సైతం

సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు గ్రామాల్లో పశువుల సంఖ్య ఇటీవల గణనీయంగా పడిపోయినప్పటికీ, పాడి ఆవులు, గేదెల పెంపకంతో పాటు, పౌల్ట్రీ రంగం వైపు రైతులు ప్రత్యేక దృష్టి సారించడంతో పశువైద్యుల అవసరం మరింత కీలక మైంది. పాడిగేదెలతో పాటు, గొర్రెలు, మేకలకు సంభవించే రోగాలకు అత్యవసరంగా అందించే మందులు సైతం కొన్ని సందర్భాల్లో ప్రైవేటులో కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ విషయమై నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పశువైద్యం పటిష్ఠ తకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా ముగిసిన మొరుమూరు కొమురన్న జాతర





**జ్యోతి నగర్ మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రెండు రోజులపాటు కొమరన్న మోర్మోర్ జాతర వైభవంగా జరిగింది అందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. జాతరను రానున్న రోజుల్లో మరింత వైభవంగా నిర్వహించడానికి తనవంతుగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సోమారపు సత్యనారాయణ, జెడ్పిటిసి ఆముల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ సూర్య సమ్మయ్య, పెండ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర కమిటీ నిర్వాహకులు గోపు ఐలయ్య యాదవ్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ని ఘనంగా శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

- స్నేహితుని పెళ్లి కోసమే వెళితే ఏకంగా ఏమలోకానికి వెళ్ళిపోయాడు

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 18 (అక్షరం న్యూస్):** ఈ మధ్యల భరత్ల పేరుతో విపరీతమైన మద్యం సేవించి ఇష్టమొచ్చినట్టు డిజె సౌండ్ పెట్టుకొని ఎగరడం కొన్ని అనర్థాలకు మూలం ఎవరు ఏం చెప్పినా తను అనుకున్నది సాధించడం కోసం యువత ఫుల్లు మత్తులో కేరింతల కొడుతూ డాన్సులు చేసే క్రమంలో డీజే అధిక సౌండ్తో గుండెపోటు రావడం సహజమే దాన్ని ఎవరు కాదన్నా అవునన్నా ఇది జగమెరిగిన సత్యం దీన్ని నివారించడంలో ప్రభుత్వం గానీ అధికారులు కానీ ప్రత్యేక చర్య తీసుకోకపోవడం తరచుగా ఇలాంటి జరుగుతూనే ఉన్నాయని అదే విధంగా యువత మద్యం మత్తులో విపరీతంగా డాన్సులు అధిక సౌండ్ పెట్టడంతో గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట ఉన్న ఇండ్లకు ప్రజలకు విపరీతమైన ఒత్తిడికి లోనవుతున్నారు. ఎవరికీ చెప్పాలో ఏం చేయాలో అర్థం కాక తనలో తానే ఆవేదనకు



గురవుతున్నారని విమర్శలు ఉన్నాయి

ఈ నేపథ్యంలో

స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో తన స్నేహితుని పెళ్లి కోసం కరీంనగర్ తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన అజయ్ కుమార్ గౌడ్ 30 సంవత్సరాలు హాజరై భరత్ వేడుకల్లో ఎంతో ఉత్సాహంగా డాన్స్ చేస్తూ ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం పలువురిని కలిసివేసింది వెంటనే అక్కడ ఉన్నవారు హుటా హుటిన సుల్తానాబాద్ హాస్పటల్ కు తరలించగా అంతలోనే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో పెండ్లి ఇంట్లో విషయ చాయలు అమ్ముకున్నాయి ఈ విషయాన్ని స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి తెరవడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి చేరి పోస్టుమార్టం పంచనామా నిర్వహించారు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ తీగల గుంటపల్లి గ్రామానికి చెందిన రావుల అజయ్ కుమార్ గౌడ్ వయసు 30 ఆదివారం పూజల మండలంలోని కొలనూరు గ్రామంలో తన స్నేహితుడి పెళ్లికి హాజరై ఆదివారం రాత్రి భారతలో డాన్స్ చేస్తుండగా సడన్గా గుండెపోటు పోటు వచ్చి మృతి చెందాడని రావుల అజయ్ భార్య రాహుల పల్లవి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై అశోక్ రెడ్డి తెలియజేశారు.

## కమలమ్మకు నివాళులర్పించిన సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు



**ఖమ్మం/ తల్లాడ మార్చి 18 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరియు చరవని ద్వారా అన్నారుగూడెం గ్రామ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కంచర్ల నాగభూషణం కుటుంబ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల నాగభూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలి కలెక్టర్ డాక్టర్: ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.18/అక్షరం న్యూస్:** పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి హై స్కూల్ మరియు సెయింట్ మేరీస్ హై స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత..




**ఖమ్మం/ వైరా మార్చి 18 (అక్షరంన్యూస్):** సమాజంలో వెనుకబడిన వర్గాలను, నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకే వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ఆ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వైరా కంటి ఆసుపత్రి ఆవరణలో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నిరుపేదలు తోర్లపాటి దాసు, మంగమ్మ అనే వృద్ధులకు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థికసాయం అందించారు. వీటిని క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, రీజినల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకరరావు చేతులమీదుగా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ క్లబ్ స్థాపించి అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న క్లబ్ ప్రతినిధులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ అసిస్టెంట్ మృతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 18(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కట్ల వెంకటేశ్వర్లు (56) ఆదివారం నాడు గుండెపోటుతో మరణించాడు. జనగాం జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం శివునిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయనకు ఆదివారం గుండెపోటు రాగా,ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల ఎంపీపీ జక్కుల అనిత, ఎంపీడీవో వీరేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు, బంధువులకు మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.18/అక్షరం న్యూస్:** నేటి నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ స్కూల్ మరియు సింగరేణి హై స్కూల్ నందు బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను, ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ ను తప్ప ఇతరులను లోనికి అనుమతించరాదని ఆదేశించారు.

## పెద్దపల్లి ఆర్డీవోగా బి.గంగయ్య



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ అధికారిగా బి గంగయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లను మర్యాద పూర్వకంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి లిబి.గంగయ్య కలిశారు.

## నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ



**పెద్దపల్లి టౌన్ మార్చి18 అక్షరం న్యూస్ :** రంజాన్ పండుగ పురస్కరించుకొని నిరుపేదలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేయడం జరిగిందని సఫా బైతుల్ మాల్ ప్రతినిధులు జనాబ్ లియాఖత్ అలీ ఖాన్ ముఫ్తీ రషీద్ సాహెబ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు తమ ఎస్ బి ఎమ్ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం కుల మతం తేడా లేకుండా వాళ్ళ అవసరాలను బట్టి సహాయం చేస్తున్నామని నిరుపేద వితంతువులు నిస్సాహయులైన వృద్ధులకు నెలనెలా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని అల్లాహ కృప వల్ల ఈ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడమే వైరా గ్రేట్ విజన్ క్లబ్ లక్ష్యం..



**ఖమ్మం/ వైరా మార్చి 18 (అక్షరంన్యూస్):** నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ పనిచేస్తుందని రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు అన్నారు. గత ఎనిమిది నెలల కాలంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు అందించామని వృద్ధులకు అనాధలకు అభాగ్యులకు నిత్యవసరసరుకులు మరియు ఆర్థిక సహాయం అందించామని వారుతెలిపారు. గత ఎనిమిది నెలల కాలంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ నూట ఇరవై పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జోన్ రీజియన్ లోనే ముందుకు సాగుతోందని రాబోయే నాలు గు నెలల కాలంలో కూడా విస్తృత సేవలు అందించి జిల్లాలో నెంబర్ వన్ స్థానం ఉండాలని రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ నందు సేవా కార్యక్రమం వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో నిత్యావసర సరకులు మరియు ఆర్థిక సహాయంను గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో అన్నారుగూడెం కి చెందిన వృద్ధ దంపతులు తొర్లపాటి దాసు మంగమ్మ కు నిత్యావసర సరుకులు మరియు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమములో జిఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, కె .గోపి, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మా రోశయ్యకు దక్కని కార్పొరేషన్ పదవి..

**- మంత్రి పొంగులేటికి ముఖ్య అనుచరుడుగా గుర్తింపు..**



**ఖమ్మం/వైరా మార్చి 18 (అక్షరంన్యూస్):** వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, యాదవ్ సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేత గుమ్మా రోశయ్యకు కార్పొరేషన్ పదవి దక్కలేదు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన ముఖ్య అనుచరుడుగా ఉన్నారు. 2012 సంవత్సరం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు పొంగులేటి శీనన్న నమ్మిన బంటుగా పనిచేశారు. దీంతో అప్పుడు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవి దక్కింది. పొంగులేటి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళటంతో ఆయనతో పాటు రోశయ్యా కూడా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరలా నామినేటెడ్ పదవులపై గుమ్మా రోశయ్య దృష్టి సారించారు. దీంతో ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవిలో ఆయన పేరు లేకపోవడంతో యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు, రోషయ్య అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. సామాజిక వర్గాల వారీగా బీసీ సామాజిక వర్గానికి చెందిన తమకు ఈసారి నామినేట్ కార్పొరేషన్ పదవి వరిస్తుందని ఆశలు పెట్టుకున్నప్పటికీ ఆయన పేరు లేకపోవడంతో ఆయన తీవ్ర అసహనానికి గురయ్యారు. వైరా నియోజకవర్గంలో పాటు ఖమ్మం పట్టణంలో యాదవ సామాజిక వర్గంలో కీలక భూమిక పోషిస్తున్న రోషయ్యకు పదవి వస్తుందన్న ఆశ ఉన్నప్పటికీ రాకపోవడంతో అభిమానులు కొంత నిరుత్సాహానికి గురయ్యారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## రమజాన్ మాసం సందర్భంగా ఉద్యోగులను గంట ముందు విరామం ఇవ్వాలి

**- కార్పొరేట్ జిఎం పర్సనల్ కు మెమొరడం ఇచ్చిన మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.18/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు కార్పొరేట్ జి.యం పర్సనల్ ను సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జి.ఎం పర్సనల్ హనుమంతరావు ను కలిసి మెమోరాండం అందించారు. ఈసందర్భంగా రజాక్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉద్యోగుల కు డ్యూటీ సమయానికి ఒక గంట ముందు ఉపవాసం విరమణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కావున మన సింగరేణి సంస్థలో కూడా రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి రజాక్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ హుస్సేన్, ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, నక్వి, సవీర్, అథర్ యాకుబుద్దీన్, ఖాజా పాషా, హనీఫ్, జానీ పాషా, రియాజ్, అజ్జుపాషా, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి







**- జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కె. వెంకటనారాయణ**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 18(అక్షరం న్యూస్):** గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె. వెంకట నారాయణ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గటనర్సింగాపూర్, ముత్తారం గ్రామాలలో తొలిరోజు పశువైద్య శిబిరాలు ప్రారంభించారు. వరంగల్ మామూనూరు పశువైద్య కళాశాల, హనుమకొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారంతో జాతీయ పథకంలో భాగంగా 7 రోజుల ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశు వైద్యాధికారులు డా. వెంకటనారాయణ, డా. బాలకృష్ణ, డా. శ్రీధర్, ములుకనూరు మహిళ డైయిరీ అధ్యక్షురాలు బుర్ర ధన శ్రీ, జనరల్ మేనేజర్ భాస్కర్ హజరైయ్యారు. ఈ సందర్భంగా డా. వెంటకనారాయణ మాట్లాడుతూ పాడి రైతులు ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డా. శ్రీధర్ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ, కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టేందుకు సెక్స్ పార్డెట్ సెమెన్ అందుబాటులో ఉందని, పాడి రైతులకు అవగాహన కల్పించారు. మహిళ డైయిరీ అధ్యక్షురాలు ధనశ్రీ మాట్లాడుతూ మహిళ సోసైటీ ద్వారా 2 వందలకు పైగా గ్రామాలలో సుమారు 24 వేల మంది మహిళల సహకారంతో 68 వేల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతులతో పశుపోషణ జరిపి సరైన కృత్రిమ గర్భాధారణ పాటిస్తే అధిక పాల దిగుబడి, ఆర్థికాభివృద్ధి సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 33 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స, చూడి నిర్ధారణ పరీక్షలు,63 పశువులకు సాధారణ వైద్యం, 3 పశువులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాష్ రెడ్డి, భీమదేవరపల్లి పశు వైద్యాధికారిని మాలతి, ములుకనూరు డెయిరీ ఇబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శం కామ్రేడ్ మాడపాటి కమలమ్మ..

**- పార్టీ ఫండ్ పేరుతో లక్షల కోట్లు గుంజుతున్న రాజకీయపార్టీలు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా మార్చి 18 (అక్షరంన్యూస్):** నేటి తరానికి ఆదర్శం అమరజీవి కామ్రేడ్ మాడపాటి కమలమ్మ అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కామ్రేడ్ మాడపాటి కమలమ్మ 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాడపాటి కమలమ్మ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కమలమ్మ చిత్రపటానికి మాడపాటి వెంకట్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ మాడపాటి కమలమ్మ తన జీవితాంతం పేద ప్రజల కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకొని సొంత స్వార్థం లేకుండా పని చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే ధైర్యశాలి అన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి నిరంతరం పోరాడుతున్నది ఒక్క కమ్యూనిస్టులే అన్నారు. బూర్జువా పార్టీలు తమ అధికారాన్ని ఉపయోగించి పార్టీ ఫండ్ పేరుతో కార్పొరేట్లు, బడా పెట్టుబడిదారుల కంపెనీల వద్ద నుంచి లక్షల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న సంగతి దేశ ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం వలన ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కోట్ల రూపాయలు రాజకీయ పార్టీల అకౌంట్లులోకి జమ అవుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేయడమే మాడపాటి కమలమ్మకు ఇచ్చే నిజమైన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, పారుపల్లి కృష్ణారావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జునరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు వడ్లమూడి మధు కమలమ్మ కుమారులు, కుమార్తెలు, అల్లుళ్లు, కోడళ్ళు, మనవాళ్ళు, మనవరాళ్లు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# కీచక ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ మెడికల్ విద్యార్థుల నిరసన



**- మెడికల్ కాలేజీలో సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు**

**- ప్రిన్సిపాల్ ,సిబ్బంది వేధింపులను నిరసిస్తూ 300 వందల మంది విద్యార్థులు కలశాల ముందు నిరసన**

**- పునాదుల దశలోనే నిలిచిపోయిన హాస్టల్ భవన నిర్మాణం**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.18/ అక్షరం న్యూస్ :** పాల్వంచ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ మరియు హాస్టల్ లో సిబ్బంది వేధింపులు తట్టుకోలేక పోతున్నామని, కాలేజీలో తాగేందుకు మంచి నీళ్ళు కూడా లేవంటూ సోమవారం మెడికల్ కళాశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు కలశాల ముందు నిరసనకు దిగారు. కళాశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులు ఉండే హాస్టల్ కు ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది రాత్రి పూట, చాటుగా వీడియో లు తీస్తున్నారని, మా దుస్తుల విషయంలో చెప్పుకోలేని విధంగా అసభ్యంగా మాట్లాడుతున్నారని, అలాగే విద్యార్థులకు అందించే భోజనము నాణ్యత లేక తినేందుకు విలుగా లేదని ,ఇదేందని అడిగితే మిమ్మల్ని డిబర్ చేస్తా అంటూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా కలశాల హాస్టల్ లో మంచి నీరు లేక అవస్థలు పడుతుంటే పట్టించుకోకుండా ఇక్కడి హాస్టల్ నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళా విద్యార్థుల హాస్టల్ నిర్మాణం ప్రారంభించి చాలా కాలం కావస్తున్నా ఇప్పటి వరకు పని పూర్తి చేసిన పాపాన పోలేదని ,హాస్టల్ వేరే చోట ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం కీచక ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ నిరసన తెలుపుతున్న విద్యార్థులను నచ్చజెప్పి ప్రయత్నం చేశారు కానీ విద్యార్థులు మాట వినక కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసనకు దిగారు.

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం..



**ఖమ్మం/ వైరా మార్చి 18 (అక్షరంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ప్రకటించి జీవో ఇవ్వడం పట్ల వైరా కమ్మ జన సేవా సమితి హర్షం ప్రకటించింది. వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో కమ్మ జన సేవా సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. కమ్మ కులస్తుల చిరకాల కోరిక కమ్మ కార్పొరేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వైరాలో కమ్మ జన సేవా సమితి సభ్యులతోపాటు కమ్మ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కమ్మ జన సేవా సమితి అధ్యక్షులు చింత నిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అభిప్రాయాలు వెల్లడిస్తూ కమ్మ కులస్తులు కూడా పేదవారు ఉన్నారని ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుకున్నారని అది ఈనాటికి నెరవేరిందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారలోకి వచ్చి వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమని వక్తలు అన్నారు కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయటంలో కీలక పాత్ర పోషించిన ఇతర నాయకులకి కి కమ్మ జన సేవా సమితి రుణపడి ఉంటామని అన్నారు. కమ్మ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావుకు రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి కి ఏర్పాటుకు సహకరించిన ఇతర నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నాయకులు కట్ట కృష్ణార్జు రావు సూర్యదేవర శ్రీధర్ డాక్టర్ కాప మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు దామా వీరయ్య మందడపు మధుసూదన్ రావు చింత నిప్పు రాంబాబు శ్రీరామనేని విజయభాస్కర్ చింతలెప్పు రాంబాబు సూర్యదేవర కృష్ణ ప్రసాద్ ఏం కృష్ణారావు మేదరమెట్ల శ్రీనివాసరావు రమేష్ పరుచూరి రాము తదితరులు హర్షం ప్రకటించారు.